# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

ఆదివారం 6-4-2025

పేజీలు: 8




# రామానాయుడు స్టూడియో భూములపై ప్రభుత్వం సీరియస్

- 15.17 ఎకరాల స్వాధీనానికి చర్యలు
- నోటీసులు జారీ చేసిన కలెక్టర్
- వారి సమాధానం కోసం నిరీక్షణ
- ఆ తర్వాతే చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్




**(విశాఖపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్)**

విశాఖ మహా నగరంలో ఖరీద్కెన భూములపై కూటమి ప్రభుత్వ కన్ను పడిరది. గతంలో ప్రభుత్వం నుంచి కారు చౌకగా భూములను కొనుక్కొని ఇప్పుడా భూములతో వ్యాపారాలు చేసే వారిపై దృష్టి సారించింది. అందులో భాగంగానే గత ప్రభుత్వం శారదా పీఠానికి కేటాయించిన భూములను కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కేటాయింపుల ఉత్తర్వులను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీచ్ రోడ్డు తిమ్మాపురం జంక్షన్‌కు అతి సమీపంలో ఉన్న ఖరీద్కెన భూములను స్వాధీనం చేసుకునే యత్నంలో కూటమి సర్కార్ వేగంగా పావులు కదుపుతోంది. రామానాయుడు స్టూడియోలో నివాస స్థలాల అంశంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులేస్తోంది. రామానాయుడు స్టూడియోలో నివాస స్థలాల కోసం 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దునకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుని ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. స్టూడియో కోసం అప్పట్లో 34.44 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించింది. అందులో 15.17 ఎకరాలు ఇళ్ల లేఅవుట్ కోసం స్టూడియో యాజమాన్యం తీవ్రంగా యత్నించింది. వైసీపీ హయాంలో ఈమేరకు లే అవుట్ కోసం ప్రభుత్వానికి అర్జీ చేసింది. అందుకు వైసీపీ ప్రభుత్వం రామానాయుడు స్టూడియో యాజమాన్యానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో దీనిపై టీడీపీ తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే వైసీపీ హయాంలో జరుగుతున్న భూదందాపై సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిటిషన్ దాఖలు చేశారు. నిర్దేశిత ప్రయోజనం కోసం కేటాయించిన స్టూడియో భూమిని దాని కోసమే వాడాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తాజాగా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఇటీవల ఆ భూముల రద్దుపై స్టూడియో యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్‌ను ఆదేశించారు. అయితే ఆ యాజమాన్యానికి తగిన సమయం ఇచ్చి చర్యలు చేపట్టాలని సిసోడియా ఆదేశించడంతో విశాఖ రెవెన్యూ అధికారులు అందుకు తగ్గట్టుగా చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్ శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయని అయితే ఆ మేరకు రామానాయుడు స్టూడియో యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామని దానికి సమాధానం వచ్చిన తర్వాత తమ చర్యలుంటాయని వెల్లడిరచారు. వారి నుంచి ఎలాంటి సమాధానం వస్తుందో పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలుంటాయని వివరించారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**(విశాఖపట్నం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్)**


సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహెూన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు, బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం ఆర్కే బీచ్ పామ్ బీచ్ వద్ద అయన విగ్రహానికి అధికారులు, వివిధ సంఘాల నాయకులు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితజాతులపట్ల అవలంబించే అంటరానితనానికి, వారికి జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపడానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్తూ ఒక కార్యకర్తగా ఆయన ప్రజాజీవనంలోకి అడుగుపెట్టారని అన్నారు. సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహెూన్నతమైన సేవలు అందించారని తెలిపారు. కేంద్ర కార్మిక మంత్రిగా అమలు చేసిన కార్మిక చట్టాలు ఇప్పటికి అమలులో ఉన్నాయని కార్మిక సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన కృషి, కష్టపడే తత్వం వల్ల దేశానికి ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని (తరువాయి 2వ పేజీలో)

# బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పంచకర్ల శంకుస్థాపన



**పెందుర్తి, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 88 వ వార్డు నరవ గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు శనివారం శంకుస్థాపన చేశారు. పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 88 వ వార్డు నరవ గ్రామంలో వాటర్ ప్లాంట్ దగ్గర నుండి మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ గట్టు దిగువ నుండి గవరపాలెం వరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు వాటర్ సప్లై సూపరింటెంట్ ఇంజనీర్ రామకృష్ణ గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ , జీవీఎంసీ జోన్ సిక్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు , స్థానిక వార్డు అధ్యక్షులు ఒబ్బిన జనార్ధన శ్రీకాంత్ , గంతకూరు శివ , ఇందుల రమణ,గల్లా శ్రీనివాసరావు , ఎల్లపు శ్రీనివాసరావు , గవర సత్తిబాబు, ఒమ్మి సత్యం , చల్లా శ్రీనివాసరావు, చెడకం సూరిబాబు, మడక పార్వతి, మడక అప్పలరాజు, మడక బంగార్రాజు, శాలపు అప్పారావు, మొత్తా అర్జున్, లింగం అప్పలరాజు ,బుదిరెడ్ల శివ , సరగడం గణేష్ , కర్రీ కోటి , ఇప్పిలి చిన్నారావు , గల్లా రమేష్ , సాలపూ కనకరాజు , మడిసి హరీష్ ,త్రిబుల్ స్ రమేష్ , బొడ్డు నాయుడు , రాడి పెంటారావు మొదలగు వార్డు ముఖ్య నాయకుల ం స్థానిక గ్రామ పెద్దలు మరియు ఎన్డీఏ మహాకూటమి నాయకులు పెద్ద సంఖ్యలు యొక్క రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అప్పన్న దర్శన వేళలో మార్పులు



**సింహాచలం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** ఈ నెల 8వతేదీ సింహాద్రి అప్పన్న స్వామి వార్షిక తిరు కళ్యాణ మహెూత్సవం నేపథ్యంలో ఈనెల 7 నుంచి 24వరకు దర్శన వేళ్లలో మార్పులు చేశారు. ఈ రోజుల్లో అర్జీత సేవలు ఉండవని అర్చకులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. 7వ తేదీ నుంచి 14 వరకు సుప్రభాత సేవ, ఉదయం, రాత్రి ఆరాధన సేవల్లో భాగస్వామ్యం ఉండదన్నారు. అలాగే రాత్రి 7 గంటల తర్వాత భక్తులకు దర్శనాలు ఉండవు. 10వ తేదీన ఉదయం 8 గంటల తర్వాత సర్వ దర్శనాలు ప్రారంభం కానున్నాయి.






# కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును నిరసిస్తూ భారీ రాస్తారోకో



**కూర్మన్నపాలెం, ఏప్రిల్ 5, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద భారీగా రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై కాంటాక్ట్ కార్మికులు సంఘాలు నిరసన తెలపడంతో అన్ని వైపుల ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు 300 మంది పైగా పోలీసులు నిరసన చేస్తున్న ప్రదేశానికి చేరుకొని కార్మికులను అడ్డుకున్నారు. ఉద్రిక్త నడుమ నిరసన కొనసాగింది.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 117వ జయంతి



**విజయనగరం జిల్లా, రాంబద్రపురం మండల, ఏప్రిల్ , మేజర్ న్యూస్ :** ఆరికతోట గ్రామ హైవే రోడ్డుపై ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి 117వ జయంతి సందర్భంగా, పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ పెంకి భీమయ్య, మండల వైఎస్సార్ సీపీ వైస్ ఎంపీపీ శేఖర్ బాబు, జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు. పెంకి సుధాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు. రేజేటి అప్పారావు, మండల ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు. జైశీల్ రాజు, ఎస్.పాపారావు,యూత్ లీడర్ అశోక్, మండల ఎంఆర్పిఎస్ నాయకులు.కిల్లాడ రాజు, పండు, చంటి,శివ,కె అప్పారావు, వై అప్పారావు పాల్గొని జోహార్ బాబు జగజీవన్ రావ్ అని నినాదాలు చేస్తూ, నివాళులు అర్పించారు.

## దాడికి పాల్పడిన నిందితులను త్వరితగతిన న్యాయస్థానంలో కఠినంగా శిక్షిస్తాం: జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**చీపురుపల్లి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** గరివిడి మండలం శివరాం గ్రామంలో యువతిపై శనివారం జరిగిన దాడికి పాల్పడినవారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడేలా చూస్తామని, కేసు మిస్టరీని త్వరలోచేధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. దాడి జరిగినట్లుగాసమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, చీపురుపల్లి డీఎస్పీ ఎస్ రాఘువులు, ఇతర పోలీసు అధికారులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ శివరాం గ్రామంలోని నేర స్థలానికి చేరుకొని, సాంకేతిక ఆధారాలు సేకరించినట్టు తెలిపారు. గరివిడి మండలం శివరాం గ్రామంలో కొండ్రు అఖిల (18)యువతి ఇంటిలో పనులు చేసుకొంటుండగా ఆమెపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడికి పాల్పడి, గాయపర్చారన్నారు. గాయపడిన యువతిని చీపురుపల్లి ఆసుపత్రికి, అక్కడ నుండిమెరుగైన వైద్యం కోసం విజయనగరం పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ కేసును చేధించేందుకు ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. నేర స్థలంను ఇప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సందర్శించి, నేర స్థలం నుండి కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించామన్నారు. త్వరలో ఈ కేసు మిస్టరీని ఛేదించి, నిందితులను అరెస్టు చేసి, త్వరితగతిని ప్రాసిక్యూషను పూర్తయి, నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపడతామని ఎస్పీ వకుల్ జిందల్ చెప్పారు. విజయనగరం పట్టణంలో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండ్రు అఖిల బాధితురాలిని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మెడికవర్ ఆసుపత్రి ఎం.డి. కే.తిరుమల ప్రసాద్ బాధితురాలికి అందించిన వైద్యం, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి జిల్లా ఎస్పీకి వివరించారు. బాధితురాలికి, ఆమె కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ధైర్యం చెప్పి, ఎటువంటి అధైర్యం వద్దని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని, కఠినంగా శిక్షింపబడే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించామని, తక్కువ వ్యవధిలోనే నిందితులపై న్యాయ స్థానంలో చార్జిషీటు దాఖలు చేస్తామని, ప్రాసిక్యూషను వేగంగా పూర్తయి, నిందితులు కఠినంగా శిక్షించేబడే విధంగా చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. బాధితురాలు చెప్పిన ఆధారాల మేరకు కొద్దిమంది అనుమానితులను అదుపులోకి తీసుకొని, విచారణ చేస్తున్నట్లు, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఆయనతోపాటు చీపురుపల్లి డీఎస్పీ ఎస్. రాఘువులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, గరివిడి ఎస్ ఐ లోకేశ్వరరావు, వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, టూ టౌన్ సిఐ టి.శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పోలీసు కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా: సీపీ శంఖబ్రత బాగ్చి






**విశాఖపట్నం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యం ఇచ్చే నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి నగర పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా పొందేలా చర్యలు తీసుకుంటూ శనివారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్, టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ నందు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై పోలీసు సిబ్బంది తో పాటుగా పలు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ ప్రతి పోలీసు కుటుంబానికి మెడికల్ భద్రత అవసరమని, విశాఖ పోలీసు యూనిట్ , దేశంలో, రాష్ట్రంలో పూర్తి హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన మొదటి యూనిట్ గా నిలవాలన్నారు. ఈ నెల ఏప్రిల్ 30 లోగా 100% హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. 24/7 పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఈ సెల్ ద్వారా ఆసుపత్రికి వెళ్లినప్పుడు పేషెంట్ ను మీరు చూసుకుంటే సరిపోతుందన్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ సదరు పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ చూసుకుంటుందని తెలిపారు. ఆకస్మికంగా ఆరోగ్యం పాడైతే సదరు ఇన్సూరెన్స్ గొడుగులా కాపాడుతుందన్నారు. మీకు నచ్చినటువంటి ఇన్సూరెన్స్ తీసుకోవచ్చునని తెలిపారు, అవసరం మేరకు నగర పోలీసు శాఖ వెల్ఫేర్ ఫండ్ నుండి కూడా తగిన నిధులు విడుదల చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. మీ కుటుంబ సభ్యులతో చర్చించి.. అవసరమైన ప్లాన్‌ను తీసుకోవాలని సీపీ తెలిపారు. అనంతరం పలు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు పోలీసు సిబ్బందికి సరిపడే పలు పాలసీ వివరాలను క్షుణ్ణంగా వివరించి, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు.

## గొలుగొండ మండలం కేంద్రంలో చలివేంద్ర ఏర్పాటు




**గొలుగొండ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** గొలుగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రమణ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న ప్రజలు దాహాన్ని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమినాయకులు బోయిన చిరంజీవి బొంగా రామకృష్ణ తదురులు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి)

## బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన నిర్వహించిన ప్రతి శాఖలోనూ ఎంతో ఉన్నతంగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోసోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టర్ రామారావు, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ , మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, బి కళ్యాణ్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ , విదసం ప్రెసిడెంట్ వెంకటరావు , ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారాయుడు,. డివిఎంసి సభ్యులు పూండి మల్లేశ్వరరావు, డి రాజబాబు , చొక్కాకుల రాంబాబు , ఏమోర్పిఎస్ సభ్యులు అలమండ ప్రసాద్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఏ. రాజు , డిఎంసి సభ్యులు అంజిబాబు, శ్రీనివాసరావు , ఆకుల మాలతి సఫాయికర్మచారీస్, భీమసేన నాయకులు సిద్ధార్థ , జోసఫ్ సీనియర్ ఎస్సీ నాయకులు , వి చిరంజీవి , పెట్టి రమణ , వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** శనివారం ఉదయం డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ విశాఖ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గనిరెడ్డి రాకేష్ చంద్ర ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు లో ఉన్న డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు గారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపడానికోసం 1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో బాబూజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జి విజయబాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి, బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ మురళి మోహన్ రాజు, బొడ్డేటి రవి కుమార్, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## 118 జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**గొలుగొండ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :** భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా గొలుగొండ మండలంలో కృష్ణ దేవి పేట కొత్త మల్లంపేట కొంగ సింగి చీడిగుమ్మల గ్రామాలలో వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహొమనకు పూలదండలు వేసి భావ పూర్ణమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏ ఎల్ పురం కొత్త మల్లంపేటలో గొలుగొండ మండల అధ్యక్షులు గజ్జలపు మణికుమారి ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత కృష్ణా దేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు ముఖ్య అతిథులు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలను అయినా సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని దళితులు ఉద్ధరణ కోసం అయినా పడిన తపనను వివరించారు బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారు ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఎంపీపీ గజ్జల మణికుమారి ఆమెతోపాటు కొంగ సింగి గ్రామ సర్పంచ్ వరాల బాబు మాజీ స ర్పంచ్ చెల్లూరి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు కొంగ సింగి టిడిపి పార్టీ అధ్యక్షులు కసవరాజు సత్యనారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు కసవరాజు సత్యనారాయణ జనసేన పార్టీ అధ్యక్షులు మణిబాబు డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి లావరాజు వంటి ప్రముఖులు హాజరయ్యారు ఈ వేడుకలకు వన్నెతెచ్చారు అంతేకాకుండా బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఆయన స్ఫూర్తిని కొనియాడారు ఈ కార్యక్రమము ద్వారా స్థానిక ప్రజలలో సామాజిక సమాన్నత్వం విద్య స్వావలంబన పట్ల అవగాహన కల్పించే ప్రయత్నం జరిగిందని చివరగా అందరూ కలిసి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతిజ్ఞ చేస్తూ ఈ వేడుకలు సఫలీకృతమయ్యాయి




# ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మునగపాక ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ మండలం మునగపాక,నాగులపల్లి, ఉమ్మలాడ గ్రామంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్. 117. వ జయంతి. వేడుకలకు.ఘనంగా నిర్వహించారు, మునగపాకలో సర్పంచ్ దిమ్మల అప్పారావు పాల్గొనగా, నాగులపల్లి లో మండల తెలుగుదేశం, జనసేనపార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు.. టెక్కలి పరశు రాం. పాల్గొని. బాబు జాగ్జీ. వన్ రామ్. వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారుమాట్లాడు తూమహానుభావులు పుట్టినరోజులు పాల్గొన అదృష్టంగా భావిస్తూ వారి స్ఫూర్తి దేశానికి ఎంతగానో దోహద పడిందని ఇటువంటి మహనీయులు మరణించిన అప్పటికి ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారు. ఈ యొక్క కార్యక్రమంలో. నాగులపల్లి గ్రామ ఉపసర్పంచ్. గోసాల గోవింద్. జడ్పీ హైస్కూల్ చైర్మన్ పొ లమరశెట్టి నూకాలయ్య. పలమరశెట్టి నాగు మల్ల అప్పలనాయుడు. జనసేన వీర మహిళలు. కె సరోజినీ సరస్వతి. .



కొణతాల రమేష్. రాపేటి శ్రీను డొక్కా రాజు. మోహన్ రావు మురళి. దేవుళ్ళు. పరదేశి. ముప్పిడి గాంధీ. పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



పాయకరావుపేట, ఏప్రిల్ 5 మెజర్ న్యూస్:

పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం భారత మాజీ ఉప ప్రధాని, దళిత జనోద్ధారకుడు, సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... దేశ పురోభివృద్ధికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ, పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఏడిద సురేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎస్ సి నాయకులు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు, పార్టీ టౌన్ సెక్రెటరీ ముంజులూరి దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ ఎస్ సి నాయకులు సలికే చిన వెంకటరమణ, సలికే గోవిందు, గంపల శ్రీను, ఇమ్మిలి దుర్గాప్రసాద్, శీకోలు కొండబాబు, కడింపల్లి రాజుబాబు, పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు, బంగారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కసింకోటలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కశింకోట, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

మండల కేంద్రమైన కశింకోట శ్రీ మహాకవి గుఱ్ఱం జాషువా కాలనీ లో, శనివారం ఉదయం 10 గంటలకు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో, డాక్టర్ బాబు జగజీవన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా, అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టీడీపీ నాయకులు,వేగి గోపి , సిద్ధి రెడ్డి శ్రీను , జనసేన నాయకులు, బుద్ధిరెడ్డి మోహన్ , డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బాబు జగజీవన్ రావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు,, నాయకులు మాటలు ఆడుతు, మన భారతదేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, న్యాయశాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, తంతి తపాలా శాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించారని అన్నారు.1972 భారతదేశానికి ఆహారం కొరత సమయంలో నూతన వంగడాలు ప్రవేశపెట్టారు, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశాన్ని రక్షించాడు ఈ దేశానికి ఎన్నో సేవలు అందించరన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాకవి గుర్రం జాషు కాలనీ, పెద్దలు, యూత్ పాల్గొన్నారు



# రాముల కళ్యాణానికి నూతన వస్త్రాలు అక్షింతలు జెండాలు పంపిణీ



మునగపాక ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సీతారాముల వారి కళ్యాణ ఉత్సవానికి అవసరమైన నూతన వస్త్రాలు భద్రాచలం అక్షింతలు హనుమాన్ జండాలు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఆధ్వర్యంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో రామాలయం ఉన్న ప్రతి గ్రామానికి శనివారం నాడు ఈ కిట్లు అందజేశారు.పిల్లా రామకుమారి నాగులపల్లి రామాలయంలో ఆలయ కమిటీ వారికి కళ్యాణం కిట్టు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి నియోజకవర్గంలో మునగపాక మండలంలో ఉమ్మలాడ, నాగులపల్లి గ్రామాల్లోల నుండి ప్రారంభం కానున్న శ్రీరామరక్ష రథయాత్ర ను హిందూ బంధువులు అందరూ శోభాయాత్రగా స్వాగతం పలికి తమ గ్రామాల్లోని భక్తులందరూ దర్శనం చేసుకునే విధంగా గ్రామాలకు రథం తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ ప్రచారక్ ఆడారి గంగాధర్, సొసైటీ అధ్యక్షులు దొడ్డి బుజ్జి, ఎల్లపు భాస్కరరావు, ఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ కొణతాల వెంకట్రావు, అనకాపల్లి జోనల్ డైరీ మేనేజర్ శరగడం రమణ,కర్రీ వాసు, మల్ల కాళేశ్వరరావు, మల్ల కాశి సురేష్, మల్ల కాశి తదితరులు పాల్గొన్నారు.



## పాయకరావుపేటలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు.

పాయకరావుపేట, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:

భారత మాజీ ఉప ప్రధాని, సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు శనివారం పాయకరావుపేట చిత్రమంధిర్ థియేటర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సంధర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, దివంగత మహానేత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఏడిద సురేష్ , పార్టీ టౌన్ సెక్రటరీ ముంజులూరి దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు సలికే చిన వెంకటరమణ, సలికే గోవిందు, ఇందుగపల్లి తాతబ్బాయి, తుమ్మలపల్లి రామారావు, శీలి ఆనందరావు, ఐనవల్లి నాగేశ్వరరావు, ఇందుగపల్లి ప్రసాద్, గంపల శ్రీను, ఇల్లపు నాగు, సారిపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదు

## - టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: పార్టీలో గ్రూపు రాజకీ యాలకు పాల్పడితే సహిం చేది లేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు హెచ్చరించారు. శనివారం ఆయన వడ్డాదిలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల బుచ్చయ్యపేట టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ఫ్లెక్సీ రగడపై ఆయన స్పందించారు. టీడీపీ ఫ్లెక్సీలలో జిల్లా అధ్యక్షుడుగా తన పేరు,ఫోటో లేకపోవడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలలో కచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. బుచ్చియ్యపేట ఫ్లెక్సీ వివాదాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే రాజుతో కూడా మాట్లాడుతాను అన్నారు. పార్టీకి నష్టం కలిగించే విధంగా గ్రూపు రాజకీయాలు,వర్గ విభేదాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత నాయకులు పైనే ఉంటుందన్నారు. కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఎలాంటి సమస్య ఉన్నా కార్యకర్తలు తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం తమ నియోజకవర్గంలో ప్రజలతోనూ,పార్టీ కార్యకర్తలతోనూ వేరు వేరుగా గ్రీవెన్స్ నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇన్చార్జిలు పార్టీ కార్యకర్తలతోనే గ్రీవెన్స్ నిర్వహిస్తారు అన్నారు.ఈ నెలాఖరు కల్లా టీడీపీ గ్రామ,మండల, జిల్లా కమిటీలు పూర్తి చేస్తామన్నారు ఈనెల 15వ తేదీ కల్లా కేఎస్ఎస్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీలోనూ నామినేటెడ్ పదవులలోనూ తగిన గౌరవం కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్,తెలుగు జిల్లా ఉపాధ్యక్షుడు సిరిగిరి శెట్టి శ్రీరామమూర్తి, సీనియర్ నేత సయ్యపురెడ్డి మాధవరావు, హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, మండల టిడిపి కార్యదర్శి ద్వారపురెడ్డి శంకరరావు, మాజీ వార్డు సభ్యుడు కే.గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బడుగువర్గాల వారికి సమాజంలో గుర్తింపు, గౌరవం : కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 5 , మేజర్ న్యూస్ :** బడుగు బలహీనవర్గాల నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి డా.బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు నగరంలోని కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో శనివారం ఘ నంగా జరిగాయి. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిదులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి, వియ్యంపేట డా.బి. ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠ శాలల విద్యార్థులు బాబూ జగ్జీవన్ రాం జీవిత విశేషాలు, ఆయన సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన చీపురుపల్లి, వియ్యం పేట, వేపాడ అంబేద్కర్ గురుకు లాలకు చెందిన పలువురు విద్యార్థు లను ప్రముఖులు సత్కరించారు. శాసనమండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్విని, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమ అధికారి బి.రామానందం, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ రిజర్వేషన్ ఫలాలు అనుభవించి ఉన్నతస్థాయికి చేరిన బడుగువర్గాలకు చెందిన అధికారులు, ఉద్యోగులంతా తమ తోటి పేదకుటుంబాల వారికి చేయూత ఇచ్చి వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా సహాయం అందించిన నాడే డా.జగజ్జీవన్ రాంకు సరైన నివాళి కాగలదని అన్నారు. బడుగువర్గాల వారు విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం పొందగలుగుతారని, విద్యార్థులంతా యీ విషయాన్ని గుర్తించి విద్యతో ఉన్నత శిఖరాలకు చేరే ప్రయత్నాలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తాము ఉన్నత స్థాయికి చేరడంతో పాటు కనీసం ఒక్కరినైనా వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహకరించాలని కోరారు. డా.జగ జ్జీవన్ రాం జీవిత విశేషాలపై కలెక్టర్ వివరిస్తూ కేంద్ర కేబినెట్ లోని అన్ని శాఖలను నిర్వహించిన ఏకైక నాయకుడు జగ్జీవన్ రాం అని చెప్పారు. జిల్లాలో 22,576 మంది ప్రభుత్వ ఉద్యోగులు వుంటే అందులో 6,972 మంది ఎస్.సి. ఉద్యోగులు, అధికారులు వున్నారని, ఎస్.సి.వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు సహాయం అందించే బాధ్యత వారిపై వుందన్నారు. బడుగువర్గాల విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి, వియ్యంపేట, వేపాడ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు డా.జగ్జీవన్ రాం జీవిత విశేషాలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ అధ్యక్షుడు పి.చిట్టిబాబు, బి.ఎస్.పి. జిల్లా అధ్యక్షుడు కె.సోములు, సామాజిక కార్యకర్త పి.సూర్యనారాయణ, ఎం.ఆర్.పి. తఎస్. జిల్లా అధ్యక్షుడు గోగు శ్రీను, పలువురు దళిత సంఘాల నాయకులు డా.జగ్జీవన్ రాం జీవిత విశేషాలపై మాట్లాడారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన బాడంగి గురుకుల పాఠశాల విద్యార్థి వై.సాయికుమార్, కొప్పెర్ల గురుకులంకు చెందిన ఎస్.జగదీష్, జి.నిఖిల్, వేపాడకు చెందిన ఛరిష్మా, వియ్యంపేటకు చెందిన సాధన, శరణ్య, నెల్లిమర్లకు చెందిన త్రివేణి, సంజన, చీపురుపల్లికి చెందిన పల్లవి, షర్మిల తదితరులను జిల్లా కలెక్టర్, ఇతర ప్రముఖులు సత్కరించారు.

# అనధికార వ్యక్తులకు అడ్డుకట్ట. ఒకరిద్దరు మినహా.!

- అర్థవంతంగా మండల సమావేశం
- భాస్కరరావు చర్యలపై సర్వత్రా హర్షం
- ఎంపీడీఓ ద గ్రేట్ అంటూ ప్రశంసలు.!



**మెరకముడిదాం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** మెరకముడిదాం ఎంపీడీఓ గొర్లె. భాస్కరరావు శనివారం మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి అభినందనలు అందుకుంటున్నారు. స్థానిక సంస్థల్లో ప్రధానంగా మండల పరిషత్ లో 90 రోజుల కొకసారి జనరల్ బాడీ నిర్వహించడం ఆనవాయితీ. ఇతర మండలాల్లో పరిస్థితి ఎలా ఉన్నా ఈ మండలంలో మాత్రం సర్వసభ్య సమావేశ భవనంలో సభ్యుల కన్నా సమావేశంతో సంబంధం లేని వ్యక్తులే ఎక్కువగా కనిపిస్తుంటారు. వివిధ అంశాలపై సీరియస్ గా చర్చజరగడం లేదు. ప్రస్తుత ఎంపీడీఓ కూడా ఇన్నాళ్లు ఓపికపట్టి శనివారంనాటి సమావేశం సందర్భంగా కఠిన నిర్ణయం అమలుచేశారు. పొరపాటున ఒకరిద్దరు అనదికార సభ్యులు, అధికారులు మినహా ఇతరులెవరూ సమావేశ మందిరంలోకి ప్రవేశించకుండా సిబ్బంది ద్వారా అడ్డుకట్ట వేశారు. దాంతో, ఎప్పట్లాగే హుషారుగా వచ్చిన అనధికారిక వ్యక్తులును సిబ్బంది అడ్డుకోవడంతో వెనక్కి వెళ్లక తప్పలేదు. ఒకరిద్దరు సమావేశంలో తప్పితే సమావేశం ప్రారంభం నుంచి ముగింపు వరకు అందరూ బయటే ప్రత్యేక గ్యాలరీలో ఉన్నారు. దీంతో, సమావేశం అర్థవంతంగా జరిగింది. ఎంపీడీఓ భాస్కరరావు తీసుకున్న నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




# రెవిన్యూ, వెలుగు అధికారులపై రచ్చ..రచ్చ.!

- పసుపు చొక్కాలు వేసుకొని పనిచేస్తే ఊరుకోను..!
- మేమింకా అధికారంలో ఉన్నామని మర్చిపోవద్దు.!
- మీకిచ్చిన కాలం అయిపోయింది. సర్దుకుపోతారా! సమరానికి సై అంటారా!
- ఇక చాయిస్ మీదే: రెవిన్యూ, వెలుగు శాఖలపై జిల్లా పరిషత్తు చైర్మన్ ఫైర్ .!



**మెరకముడిదాం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలం సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశం ప్రారంభంలో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. వాటిని ఈ క్రిందిన యధావిధిగా మాటల్లో పొందుపరుస్తున్నాము. “ ఇక సమయము లేదు. సర్దుకుపోతారా! సమరానికి సై అంటారా! ఇక తేల్చుకోవాల్సిందే మీరే! యువర్ ఛాయస్. మీకు ఇచ్చిన కాలం అయిపోయింది అయినా మీలో మార్పు రాలేదు. మీరు మంచివాళ్లే కానీ, ఏ నోట విన్నా, ఏ నోట కన్నా, రెవిన్యూ, వెలుగు శాఖల మీదే ఫిర్యాదులు మీద ఫిర్యాదులు వస్తున్నాయి. కారణం కానరాదు కొను జరగటం లేదు. అసంతృప్తి జ్వాలలు దావానములా వెల్లు ఉబుకుతున్నాయి. దీనికి కారణం మీ కింద ఉన్న ఉద్యోగస్తులు, పనితీరా ! లేదా మీరే అందులో బాధ్యులుగా ఉన్నారా? మేము ఇంకా అధికారంలోనే ఉన్నాం. అది మర్చిపోకండి చేజేతలా చేతులు కాల్చుకోవద్దు.” అంటూ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల రెవెన్యూ అధికారి పైనా, సభ వెలుపల రివ్యూ మీటింగులో వెలుగు ఏపిఎం ధనలక్ష్మి పైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మాటలో చెప్పాలంటే గంట పాటు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభలో ఆ రెండు శాఖలపైనే 45 నిమిషాలు చర్చి జరిగిందంటే పరిస్థితి ఎంత తీవ్రతరమైనదో అర్థం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా,ముఖ్యంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తలచుట్ల. హరిబాబు, సోమలింగాపురం మండల ప్రాదేశిక సభ్యుడు సీతారాం తదితర గ్రామాల నాయకులు, రెవిన్యూ వెలుగు అధికారులపై చేసిన ఫిర్యాదుకు, చైర్మన్ ఆ రెండు శాఖల అధికారులు పై అసహనానికి లోనయ్యారు. సాక్షాత్తు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తలచుట్ల.హరి బాబు మీ కార్యాలయానికి పనికోసం వెళితే ,మీ రెవెన్యూ అధికారులు కారణం లేకుండా మూడు నెలల పాటు తిప్పారని, అంతేకాక సహచర ఉద్యోగుపై మండల డిప్యూటీ తాసిల్దార్ దుర్భాషలాడారని ఆరోపణలు వస్తున్నాయి. దీనికి సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు హరిబాబు రెవిన్యూ శాఖపై అవినీతి ఆరోపణలు చేస్తూ ముడుపులు తీసుకుని కూడా పనిచేయడం లేదని చెబుతుండగా చైర్మన్ చిన్న శ్రీను హరిబాబును సముదాయించారు. అలాంటి మాటలు సభలో ఆడకూడదని సంకేతాలు ఇచ్చారు. దీంతో హరిబాబు మిన్నకుండి పోయారు.

అంతేకాక ఐదారు పంచాయతీ ప్రజా ప్రతి నిధులు మండల రెవెన్యూ అధికారిపై ఆరోపణల పరంపరను కొనసాగించారు. మరో అధికారి వెలుగు ఏపీఎం పైనా సేమ్ టు సేమ్ ఫిర్యాదులు. ఏపీఎం ఇష్టానుసారంగా వివోలను మార్చుతున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెళ్లడం లేదని,ఆగ్రహించారు. మేము ఇంకా ఒక ఏడాది వరకూ పదవుల్లో ఉంటామని, అది గుర్తు ఎరిగి అధికారులు పనిచేయాలని, రెవిన్యూ ,వెలుగు అధికారులపై తీవ్ర స్థాయిలో చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇందులో కొసమెరుపు ఏమిటంటే, అధికార తెలుగుదేశం పార్టీ నుంచి ఒకే ఒక సభ్యుడు గరుగుబిల్లి సర్పంచ్ పాల్గొన్నారు. ఆయన సభలో సమస్యలపై ప్రొటెక్ట్ చేయలేకపోయాడు. ఇదే సందర్భంలో గర్భాం మేజర్ పంచాయతీ సర్పంచ్ గాబ్రియల్ లేచి అధికారులు పంచాయితీల హక్కులను కాల రాస్తున్నారని, కనీస గౌరవం సర్పంచ్ లకు కనీస గౌరవం లేకుండా పోయిందని సభాముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఈఓ శ్రావణి తేజ వ్యవసాయ శాఖ సంబంధించి న విషయాలను తెలియజేశారు. రైతులకు 42 పంపు సెట్లు సబ్సిడీ పైన వచ్చాయన్నారు. దీనిపై స్పందించిన సభ్యులు కొందరు వ్యవసాయ శాఖ ద్వారా వచ్చిన వరి యంత్రాలు ఇతర పరికరాలపై సమాచారం ఇవ్వడం లేదని సభాముఖంగా ఏవో పై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఏవో సమాచారంను రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని తెలియజేశారు. అనంతరం మంచినీటి సరఫరా విభాగం ఏ.ఈ శివకుమార్ మాట్లాడుతూ వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా సమ్మర్ క్రాస్ ప్రోగ్రాముకు చేపట్టామని తెలియజేశారు. పశువైద్యాధికారి డాక్టర్ హేమావతి మాట్లాడుతూ మండలంలో పశువులుకు వేసవిలో నీటి కొరతను నివారించేందుకు నీటి కుండీలకు ప్రతిపాదనలు అన్ని పంచాయతీల నుండి అడిగామని, మూగజీవులకు వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా చూస్తామన్నారు. అనంతరం విద్యుత్ విభాగంపై ఆ శాఖ ఏ.ఈ దివాకర్ మాట్లాడుతుండగా , గర్భాం సర్పంచ్ గాబ్రియల్, మెరకముడిదాం ఎంపీటీసీ సభ్యుడు గోపి తమ గ్రామ సమస్యలను సభాముఖంగా తెలియజేస్తూ గర్భాం లో తరచూ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని సర్పంచ్ గాబ్రియల్ ఏ ఈ దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామంలో విద్యుత్ స్తంభాలు చాలా వరకు పాడైనట్లు ఎంపిటిసి గోపి సభాము దివాకర్ కు తెలియజేశారు. ఈ మండల సమావేశంలో అందరు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్, మండల పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయక్, ఏపీఎం ధనలక్ష్మి, మంచినీటి సరఫరా విభాగం ఏ. ఈ శివకుమార్, పంచాయతీరాజ్ ఏ.ఈ హరికృష్ణ, ఉపాధి హామీ ఈ.సీ ఆల్లెన. నరేంద్ర కుమార్ , గర్భాం, మెరకముడిదాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, ధర్మ శ్రీను తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రాంకి ఘన నివాళి

నరసన్నపేట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :

నరసన్నపేట వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ముచ్చ గణేష్ , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ సర్పంచ్లు బురల్లి శంకర్ , కనపల శేఖర్ రావు , ఎంపిటిసి నేతింటి రాజేశ్వర రావు, మాజీ డైరెక్టర్లు



పొట్నూరు సాయిప్రసాద్ , బబ్బోది ఈశ్వరరావు , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , కనపల అరవింద్ , ధర్మాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## డి. జి.పురం లో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

నందిగాం సూర్య:ఏప్రిల్ 04మేజర్ న్యూస్.

మండలం లో గల డి. జి .పురం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామ మందిరం లో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు,భక్తులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనం గా ప్రారంభం అవ్వడం తో గ్రామం లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ మందిరాన్ని గ్రామానికి చెందిన క్రీ.శే పొందల తుంబయ్య నాయుడు మరియు రాందాస్ మాస్టర్ మరియు వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ,దాతలు సహకారం తో 5సంవత్సరాల క్రితం రెండు కోట్ల రూపాయలు తో నిర్మించడం జరిగింది.ఈ వేడుకలు తేదీ 4 4 2025 నా ప్రారంభం అయ్యి తేదీ ముగుస్తాయని ఆలయ ధర్మకర్త పొండ్దల రామకృష్ణ తెలిపారు. నాల్గవ తేదీన ఉదయం సుప్రభాత సేవ, నిత్యార్చనలు ,విగ్నేశ్వర పూజ ,పుణ్యాహవచనం, పరిషత్, కృత్య త్రయం, దీక్షరాదన ,అఖండ దీప స్థాపన, స్వామివారి కల్యాణ సుబరాట ,మండల మండప వాహన నీరాజనం, మంత్రపుష్పం, తీర్ధ ప్రసాద వితరణ జరుగునని తెలిపారు మధ్యాహ్నం నాలుగు గంటల



నుంచి స్వామివారి తి రు వీధి మేళతాళాలతో కడు రమ్యంగా గ్రామంలో ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. 5వ తేదీ పలు కార్యక్రమాలు జరుగునని ఆరవ తేదీన నారాయణ సేవ అన్నప్రసాదం వితరణ జరుగుతుందని ఆలయ ధర్మకర్త తెలిపారు. ఈ కార్యక్రమాలన్నిటిని గ్రామ పురోహితులు శ్రీ భాగవతుల గౌరీ శంకర శర్మ ఆధ్వర్యంలో మరియు తగు రిత్వికుల సహకారంతో జరుగునని తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతో ఉజ్వల భవిష్యత్తు




ఆమదాలవలస, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సువ్వారి మురళీధరరావు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో భవిత పాఠశాలలో శనివారం జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి మంచిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. విద్యా వ్యవస్థలో పదవ తరగతి చదువులకు తొలిమెట్టుగా విద్యార్థులు భావించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంపై కూడా మక్కువ చూపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువ్వారి సునీత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రీ సర్వే తో రైతు సమస్యలు పరిష్కారం




**-కట్యాచార్యులపేటలో రీ సర్వే అవగాహన ర్యాలీ**

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలను తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆర్డీవో సాయి ప్రత్యూష అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో శనివారం రీ సర్వే అవగాహన ర్యాలీ - గ్రామ సభను నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలకు ఈ కార్యక్రమంతో మేలు జరుగుతుం దన్నారు. రైతులు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని సూచించారు. రైతులు అందజేసిన ఫిర్యాదుల ఆధారంగా కొన్ని భూమి సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించారు. భూ హక్కులు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఆలయ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ రీ సర్వేను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, తాసిల్దార్ రాంబాబు, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రాజు ఔదార్యం

కొత్తూరు ఏప్రిల్ 05(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడిన బామిడి రాజు తన ఔదార్యం మరోసారి చాటుకొన్నారు.ఒంద్రుజోల పంచాయితీ గులివిందల పేట గ్రామానికి చెందిన ఈసర్ల తిరుపతి రావు, అమ్మలు అనే దంపతులు ఇటీవల అనారోగ్యం పాలై చని పోయారు. వారికి అవనిక అనే ఐదేళ్ల కుమార్తె ఉంది. తల్లిదండ్రులు చనిపోవడం తో అనాధైన అవనిక (5) నాన్నమ్మ ఈసర్ల అమ్మన్నమ్మ సంరక్షణ లో ఉండేది. అయితే విధి వక్రీకరించింది. బాలిక నాన్నమ్మ కిడ్నీ వ్యాధిబారిన పడి మరణించింది. ఎవరు లేని అవనిక పరిస్థితి అగమ్యగోచారంగా మారింది. గ్రామస్తులు ద్వారా బాలిక పరిస్థితి తెలుసుకొన్ని రాజు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. బాలికకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ,



విశాఖపట్నం జిల్లా భీమిలి లో గల యస్ ఓయస్ అనాధశారణాలయం కు తీసుకొని వెళ్లి అందులో చేర్పించారు. ఎవరు ఆదరణ లేని అనాధ బాలికను శరణా లయం లో చేర్పించడంతో గ్రామస్తులు, మహిళలు రాజు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల నాసగభూషనరావు, తోగిరి రవి,బత్తిలి భాస్కర రావు, దంపక రామా రావు,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

సరుబుజ్జిలి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పల్లె పండుగ పేరుతో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు అన్నారు. సరుబుజ్జిలి మండలం తెలికిఎంట పంచాయితీ పరిధిలో ఎల్ పి ఎం అగ్రహారం గ్రామంలో ఈత గోర్జి రహదారి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో రహదారి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని



పేర్కొన్నారు. మహాత్మ గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లె పండుగ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం పై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేందుకు అందుకు కావలసిన నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజానికి విద్య ప్రామాణికం



ఆమదాలవలస, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

ఆరోగ్యవంతమైన సమాజానికి విద్యా ప్రామాణికంగా మారుతుందని జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ముద్దాడ వెంకటరమణ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ లో ఇండియా లెటర్స్ ట్రస్ట్ చెన్నై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాలు యానిమేటర్ ఓరియంటేషన్ ,మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ గుర్తించాలని, విద్య ద్వారానే సామాజిక స్పృహ, మార్పు, అభివృద్ధి, సంక్షేమము కలుగుతుందని అన్నారు. విద్యకు వయసుతో తారతమ్యం లేదని, కులమతాలతో తారతమ్యం లేదని, ప్రాంతీయతతో తారతమ్యం లేదని ప్రతి ఒక్కరూ విద్య ద్వారా ఆర్థిక పురోభివృద్ధి కుటుంబ నిర్మాణము జరుగుతుందన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఈ 15 గ్రామాలలో గొప్ప చైతన్యం కలుగుతుందని ప్రోత్సహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాసనే కార్యక్రమం ద్వారా మాతో కూడా చేయకలిపితే మరింత విద్యావంతులం తీర్చిదిద్దొచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ తాళబత్తుల ధనంజయ, సంస్థ అధ్యక్షులు అరుణ్ కుమార్, స్థానిక పెద్దలు గంట బోర్నో ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు అప్పలరాజు కృష్ణారావు, జక్కయ్య , అప్పారావు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి



**పాలకొండ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అట్టడుగు వర్గాల హక్కుల కోసం, సమాజంలో వారికి తగిన గుర్తింపు కోసం తన జీవితాన్ని త్యాగం చేసి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్ అని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు అలజంగి చిన్నారావు అన్నారు. డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్ 118వ జయంతి సందర్భముగా స్థానిక నగర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమ సమాజ స్థాపన కోసం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ తన సుదీర్ఘ 50 ఏళ్ల పార్లమెంట్ జీవితంలో కృషి సలిపిన మహోన్నతి వ్యక్తిని మాదిగ ఉద్యోగుల సమైక్య సీనియర్ నాయకులు యమ్మల సతీష్ అన్నారు. ఎవరికీ సాధ్యపడనంతగా స్వాతంత్ర్యము అనంతరం 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసము, సమాజంలో విప్లవాత్మకమైన మార్పుల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నతి వ్యక్తిని ఆయనను మాదిగ ఉద్యోగుల సమైక్య పాలకొండ అధ్యక్షులు లోపింటి జడ్డియ్య కొనియాడారు. కులరహిత సమాజం కోసం బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం తనజీవితాన్నే త్యాగం చేశారని రెండవ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి ఆకుల కుమార్ అన్నారు. బాబు జగజీవన్ జీవిత ఆశయాలను ముందు తరాలకు అందించవలసిన బాధ్యత నేటి తరము యువతపై ఉందని మాదిగ ఉద్యోగుల సమైక్య గౌరవ సలహాదారులు గుత్తావిల్లి లాజరస్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు సబ్బ నాని బాబు,యామల ఈశ్వరరావు మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు కొరటాని రవి భోగి విశ్వేశ్వరరావు సార్తి మహేశ్వర రావు ఎందవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారు



**పాలకొండ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** సంఘ సంస్కర్త, సామాజిక న్యాయ ఉద్యమ సారథి, తన పాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని కృషి చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికీ కట్టుబడి పనిచేస్తోంది. మహనీయుల మాటల నిర్దేశంలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కుంపి, నానాజీ, ముర మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## నీలాపు వంశ నాగదేవత వార్షిక వేడుకలు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి నీలాపు వంశం కుల దేవత అయిన నాగదేవతకు ప్రత్యేక పార్థన కార్యక్రమం ఊరు పొలిమేరలో ఉన్న చెరువులో ఉన్న దేవరును నేలాపు కుటుంబీకుల నాగదేవత గుడికి పేల తాళాలతో ఘటాలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మ వారిని కొలిచేందుకు విశాఖ పట్నం, విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన వారు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. నాగదేవతకు పాలు గుడ్లతో పాటు వస్త్రాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. నాగదేవతా ప్రతిమలను ఊరేగించి అను కోవచ్చావా కార్యక్రమానికి కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవ వేడుకల్లో భాగంగా తప్పేడుగుల్లు, కోలాటం, హరిదాసు కీర్తనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.

## ఉద్దవోలులో బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు



**తెర్లాం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలో శనివారం జరిగిన బాబు జగ్ జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉపాధ్యాయులు కే సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత గ్రామములో ఏర్పాటుచేసిన బాబు జగ్ జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూర్యనారాయణ రావు మాస్టారు మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు అనేక రకాల సేవలు అందించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు మార్గదర్శకాలు అయ్యారని వారి జీవితాల్లో వెలుగు నింపారని ఆయన కొనియాడారు. అలాగే యువత పలు కార్యక్రమాలు నిర్వహించి జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు .కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మేధావులు యువత తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలను వ్యతిరేకించండి



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 5 , మేజర్ న్యూస్ :** భారత దేశాన్ని కార్పొరేట్లకి బిజెపి ప్రభుత్వం అప్పనంగా ధారాదత్తం చేస్తున్న మోడీ నియంతృత్వ కుట్రల అడ్డుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విజయనగరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిపిఐ విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) దేశవ్యాప్తంగా మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు నరేంద్ర మోడీ వికృత చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సిపిఐ ప్రజా చైతన్యం కోసం రాజకీయ ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ, అమిత్ షాలు విచ్చిన్నకర శక్తులుగా వ్యవహరిస్తూ మతోన్మాద రాజకీయమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. మోడీ రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ రైతులను దారుణంగా మోసం చేశారని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి నట్టేట ముంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో ఎన్నికల జరిగితే ఆ రాష్ట్రంలో ప్రముఖుల వేషధారణలో పగటి వేషాలు వేసుకుంటూ ఎన్నికల్లో ఓట్ల కోసం ఊరూరా తిరుగుతున్నారని విమర్శించారు.

ఢిల్లీలో ఉన్న ఈ డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రాంతీయ పార్టీలను భయపెట్టి లొంగదీసుకున్నారని మండిపడ్డారు. గతంలో జగన్మోహన్ రెడ్డి, నేడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కూడా మోడీ విష కౌగిలిలో ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ, సీతారామన్ లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తంగా చేశరాన్నారు. ప్రాంతీయ పార్టీల వారు మోడీ నియంతృత్వానికి భయపడి ఆయనను నెత్తిన పెట్టుకొని మోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ట్రంప్ లు లంబు జంబుల్లాగా తయారయ్యారని విమర్శించారు. మతం పేరుతో ప్రజలను విడదీసి విద్వేషాలను రెచ్చగొట్టి అంబేద్కర్ రచించి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలోనే ధనవంతులుగా కార్పొరేట్ వర్గాలు ఎదిగేందుకు మోడీ పని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వ మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకోవాలని లక్ష్యంతో సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. మతం పేరుతో ప్రజలను విడదీసి విద్వేషాలను రగిలించి అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా ఆర్ ఎస్ ఎస్ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొందూరు అప్పలరాజు, బూర వాసు తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్ల చిన్నారిపై 15 ఏళ్ల బాలుడు అత్యాచారం పోక్సో కేసు నమోదు బాలికను పరామర్శించిన ఆర్డీవో

**లక్కవరపుకోట, క్రైమ్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** మండలములోని రంగరాయపురం గ్రామములో అభం శుభం తెలియని 5 ఎల్ల చిన్నారి పై 15 ఎల్ల మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ప్రక్క ఇంటిలో ఉండే మైనర్ అబ్బాయి టి వి చూసేందుకు చిన్నారి ఇంటికి 9 గంటల ప్రాంతం లో రాగా చిన్నారి తల్లి పాపని ఇంట్లో వదిలేసి ఇంటిబయట గిన్నెలు తోముకుని తిరిగి వచ్చే లోపు చిన్నారి పై బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు ఈ దృశ్యాన్ని ఇంట్లోకి వచ్చిన తల్లి చూసి శుక్రవారం రాత్రే ఎల్ కోట పోలీసులకు పిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టామని బాధిత చిన్నారిని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వేపాడ ఎస్ ఐ బి దేవి ఆధ్వర్యములో పంపించామని చిన్నారి ఆరోగ్యం నిలకడగా నిలకడగా ఉందన్నారు క్లూస్ టీమ్ అలాగే డాక్టర్స్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అత్యాచారం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది అని నిందితుడి పై అత్యాచారం పొక్షో కేసు నమోదు చేశామని మైనర్ కావడం తో నిందిత బాలుడ్ని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తాము అన్నారు



బాధిత చిన్నారిని ఆర్ డి ఓ దాట్ల కీర్తి ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద్ రావు లు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు ఈ ప్రెస్ మీట్‌లో సి ఐ ఎల్ అప్పలనాయుడు ఎస్ ఐ సి ఎచ్ నవీన్ పడాల్ పాల్గొన్నారు

# ఘనంగా జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** బాబుజీ జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు పార్వతీపురం ఎస్ పి కార్యాలయం లో ఎస్ పి మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని గుర్తు చేశారు. శనివారం ఆయన 118వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,పోలీస్ అధికారులు,సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంటరానివారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని గుర్తు చేసారు.ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ బీహార్‌లోని షాహాబాద్ ఇప్పుడు భోజ్‌పూర్ జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు అన్నారు.ఆయన వలసవాదం, సామ్రాజ్య వాదాలకు వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమంకు నిర్మూలనకోసం జరిగిన సామాజిక సంస్కరణోద్యమాలు కన్న ముద్దుబిడ్డ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, భారతదేశ స్వరాజ్య ఉద్యమంతో, తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన జగ్జీవన్‌రామ్ జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రిక ప్రాధాన్యత కలిగి ఉంది అన్నారు. జగ్జీవన్‌రామ్‌ని స్మరించుకోవడం అంటే భారతదేశ స్వాతంత్ర్యం, సామాజికోద్యమాల ప్రాంగణాన జరిగిన, ఉప్పొంగిన సమరోజ్వల సమున్నత ఘట్టాలను




గుర్తు చేసుకోవడమే అని తెలిపారు.అతను 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు అని, అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు అని గుర్తు చేశారు.జగ్జీవన్‌రామ్ మహెూన్నత నాయకత్వం, వ్యక్తిత్వం, సేవలు భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థకు, సంస్థలకు మహాబలాన్ని చేకూర్చిపెట్టాయి అని, భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ (1952)లో ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిదిసార్లు గెలిచారు, ముప్పైమూడు సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించి మొదటి శ్రేణి పార్లమెంటేరియన్‌గా నిలిచారు అని గుర్తు చేస్తూ ఆయన సేవలను కొనియాడారు.ముప్పై మూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రిగానూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు, ఆయన నాయకత్వాన చేసిన అనేక ముఖ్యమైన మౌలికమైన చట్టాలు దేశ సామాజిక పరివర్తనలో, అమలు జరిగిన సామాజిక న్యాయంలో ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తున్నాయి అన్నారు. దేశంలోని పేదవర్గాలు, శ్రామిక ప్రజలు, సగటు మనుషులు, వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వారి హక్కులు, అభివృద్ధికోసం జగ్జీవన్‌రామ్ తీవ్రంగా కృషి చేశారు అని నేటికీ ఆయన్నే స్ఫూర్తిదాయకంగా తీసుకుని ముందుకు సాగడం జరుగుతుంది అన్నారు.ఈ దేశం, ఈ ప్రజలు బాబూజీ సేవలను ఎప్పటికీ గుర్తుంచు కోగలదు అని, సామాజిక, రాజకీయ బానిసత్వాలపై జీవితాంతం యుద్ధం చేసిన బాబూజీ ఎప్పటికీ, ఎల్లరకీ స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు అని అణగారిన సమూహాల మహానాయకుడు, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆయన చూపిన భాటలో మన మంతా ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ,ఏఆర్ ఆర్‌ఐ లు నాయుడు,రాంబాబు, ఆర్ఎస్సైలు మరియు ఎస్బీ, డిసిఆర్బి , స్పెషల్ పార్టీ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# యువతిపై దాడి కేసు మిస్టరీని త్వరలో చేధిస్తాం

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** గరివిడి మండలం శివరాం గ్రామంలో యువతిపై ఏప్రిల్ 5న జరిగిన దాడి కేసు మిస్టరీని త్వరలో చేధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. దాడి జరిగినట్లుగా సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, చీపురుపల్లి డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ శివరాం గ్రామంలోని నేర స్థలంకు చేరుకొని, సాంకేతిక ఆధారాలు సేకరించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - గరివిడి మండలం శివరాం గ్రామంలో కొంద్రు అఖిల (18 సం.లు) అనే యువతి ఏప్రిల్ 5న ఇంటిలో వంట పాత్రలు తోముతుండగా, ఆమెపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడికి పాల్పడి, గాయపర్చారన్నారు. వెంటనే, గాయపడిన యువతిని వెంటనే చీపురుపల్లి ఆసుపత్రికి, అక్కడ నుండి మెరుగైన చికిత్స కొరకు విజయనగరం తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ కేసు మిస్టరీని చేధించేందుకు ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. నేర స్థలంను ఇప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సందర్శించాయన్నారు. నేర స్థలం నుండి కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించామన్నారు. త్వరలో కేసు మిస్టరీని ఛేదించి, నిందితులను అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తోపాటు చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కొత్తపేటలో పురాతన శివలింగం లభ్యం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉన్న ఎర్ర చెరువులో పురాతన శివలింగం శనివారం లభ్యమైంది. స్థానిక రైతులు చెరువులోని మట్టిని యంత్రంతో తవ్వుతుండగా శివలింగం కనిపించింది. సుమారు 50 సంవత్సరాల క్రితం పెద్ద ఎత్తున వరదలు సంభవించాయని, అలా వచ్చిన వరదల్లో ఎగువ నుంచి శివలింగం కొట్టుకొని వచ్చి ఉండొచ్చునని స్థానిక పెద్దలు చెబుతున్నారు. అలా కొట్టుకొచ్చిన శివలింగం ఎర్ర చెరువులో పూడుకుపోయి ఉంటుందని భావిస్తున్నారు. చెరువులో లభ్యమైన శివలింగానికి గ్రామస్తులు పూజలు నిర్వహిస్తున్నారు.

# ట్రేజరి సర్వీస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్‌గా నవీన్




**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా ట్రెజరీ డిపార్ట్మెంట్ ఎన్నికలు శనివారం విజయనగరంలో జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ ట్రేజరి సర్వీస్ అసోసియేషన్ (ఏ పి టి ఎస్ ఏ ) జిల్లా ఎన్నికలలో ప్రెసిడెంట్ గా డి.నవీన్ చంద్ , అసోసియేట్ ప్రెసిడెంట్ గా పి.సురేష్ కుమార్, జిల్లా సెక్రటరీ గా కె.వి.ఎస్.ఎస్. సిందూర , వైస్ ప్రెసిడెంట్ గా ( ఫిమేల్ ) ఎస్.దివ్య భారతి , వైస్ ప్రెసిడెంట్ - 1గా పి. సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ - 2 వై. కామినాయుడు , వైస్ ప్రెసిడెంట్ - 3 గా బి.వి.ఎస్.ఏం. నాయుడు , జాయింట్ సెక్రెటరీస్ గా వి.సరస్వతమ్మ, టి. అనిల్ , ఎస్.రంజిత్ కుమార్ , ట్రేజరర్ గా జి.ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యాక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్ గా పి.కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఎస్. భాస్కర్, ఎలక్షన్ అబ్జర్వర్ గా డి.రమణ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులు పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దింటి అ ప్పారావు , జి .నారాయణ , నాయుడు జగన్నాధం, కామ రాజు, సత్యం నాయుడు, ఏ పి ఎన్ జిల్లా ఓ జిల్లా మరియు టౌన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీధర్ బాబు, ఆవు సురేష్ , వై.ఆనంద్ కుమార్, ఏ.కనకరాజు కోశాధికారి ఎస్.వి.సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.వి.ఆర్.ఎస్. కిషోర్ కుమార్, ఏ పి టి ఎస్ ఏ శ్రీకాకుళం జిల్లా , ఏ పి టి ఎస్ ఏ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా , ఏ పి టి ఎస్ ఏ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లా నుండి కార్యక్రమం నకు అధిక సంఖ్య లో ట్రేజరి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సీతారాముల కల్యాణం





**నెల్లిమర్ల, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారాముల కల్యాణం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామస్వామి వారి ఆలయ పరిధిలోని కల్యాణ మండపంలో స్వామి వారి కల్యాణం కనుల పండువగా జరిపించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో వివాహ వేడుక నిర్వహిస్తారు. సీతారాముల కల్యాణానికి జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ప్రభుత్వ లాంఛనాలతో కల్యాణం జరిపించనున్నారు. శ్రీరామనవమి సందర్భంగా వేకువజామున 4 గంటల నుంచి స్వామి వారి దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు. దీని కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు తదితర వీఐపీల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సాధారణ భక్తులను శీఘ్ర, ఉచిత దర్శనాలకు అనుమతిస్తారు. ఉత్తర రాజగోపురం నుంచి ఉచిత, తూర్పు రాజగోపురం నుంచి శీఘ్ర దర్శనాలకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచనున్నారు. దర్శనాలకు సుమారు 20 వేల మంది భక్తులు విచ్చేస్తారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. శ్రీ సీతాముల కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు శనివారం సమర్పించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, దళిత తొలి ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషివాలుడు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శనివారం గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ లో పలు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి వారి యొక్క సమస్యలను వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి, పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి జనసేన ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన పప్పల సూర్యనారాయణకు నోటి క్యాన్సర్ తో బాధపడడంతో జనసేన పార్టీ శుక్రవారం ఆర్థిక సాయం చేసింది.సూర్యనారాయణ గత ఏడాది కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో సర్పంచ్ కోట్ల రఘు మండల జనసేన నాయకులు కలిసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పందించి ఆమె ఆదేశాల మేరకు మండల నాయకులు వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించారు.ఈ మేరకు జనసేన పార్టీ తరపున రూ.40 వేల ఆర్థిక సాయాన్ని వ్యాధిగ్రస్తుడు సూర్యనారాయణకు అందజేసి ఒకింత ధైర్యాన్ని నింపారు. వ్యాధిని నయం చేసేందుకు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారని ఈ విషయాన్ని జనసేన నాయకులకు వ్యాధిగ్రస్తునకు చెందిన కుటుంబం వివరించగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే లోకో నాగమాధురి దృష్టికి తీసుకు వెళ్తామని అన్ని విధాల ఆదుకునే విధంగా తమ వంతు పూర్తిగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పతివాడ శ్రీనివాసరావు,సర్పంచులు కోట్ల రఘు,సత్తిబాబు,గణేష్, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



**బొబ్బిలి ఏప్రిల్ 5: మేజర్ న్యూస్:** కాగాన సునీల్ కుమార్ (ఎంఆర్ పి ఎస్) విజయనగరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేనే మరియు విజయనగరం జిల్లా హ్యూమన్ రైట్స్ కార్యదర్శి) ఆధ్వర్యంలో స్థానిక బొబ్బిలి పోలీస్ స్టేషన్ వారు నిర్వహించిన చలివేంద్రంలో శనివారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ చలివేంద్రానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి డీఎస్పీ శ్రీమతి భవ్య రెడ్డి మరియు సిఐ సతీష్ కుమార్ చేతులమీదుగా బాటసారులందరికీ చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం డిఎస్పీ కి బాబు జగజ్జీవన్ రామ్ గారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే పిఏ కోటగిరి హర్షవర్ధన్ మరియు బొబ్బిలి నియోజకవర్గ అధ్యక్షులు కింతలి రాము పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం తహసీల్దార్ కార్యాలయంలో శని వారం మాజీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ శేఖరం మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆనాటి భారతదేశానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా నిర్వహించి అందరి మన్ననలను సంపాదించుకున్నారని అన్నారు. దేశానికి ప్రధానమంత్రి పదవి చేపట్టిన ఎంతో సాదాసీదాగా అందరితోనూ ఉండేవారని అన్నారు. అటువంటి దేశ నాయకులను నేడు ప్రతి ఒక్కరూ ఆయన బాటలోనే నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరిబాబు, సిబ్బంది తిరుపతిరావు, వీఆర్వోలు, విఆర్ఏలు, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. శనివారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో.... పట్టణం నుంచి ప్రజానీకం, మరియు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి....సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.




## అణగారిన వర్గాల ఆశాజ్యోతి
## బాబు జగ్జీవన్‌రామ్






**పార్వతీపురం, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర కొనియాడారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఐటిడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి స్థానికంగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ అణగారిన, అట్టడుగు వర్గాల కొరకు పోరాటం చేసిన మహా వ్యక్తి అని ప్రసంశించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని తరుణమిది అని తెలిపారు. 28 ఏళ్ల వయసులో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైందని అన్నారు. జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వంలో కార్మిక, కమ్యూనికేషన్లు, రక్షణ మంత్రిత్వ శాఖలతో సహా ముఖ్యమైన పదవులను చేపట్టి, దేశంలో పలు మార్పులకు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వంలో దేశ విధానాలు, పాలనను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా రెండుసార్లు చేపట్టి తన హరిత విప్లవానికి నాంధి పలికారని కితాబిచ్చారు. ఆయన వ్యవసాయ రంగంలో తెచ్చిన సంస్కరణలు నేటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా 1974 ఏర్పడిన ఆహార సంక్షోభం సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారని తెలిపారు. దళిత హక్కుల కోసమే కాదు, మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొని, అందరినీ చైతన్యపరిచేవారని చెప్పారు. చరిత్ర గురించి తెలిసిన వాళ్ళే చరిత్ర సృష్టిస్తారని, స్వాతంత్ర సమరయోధులను, పోరాట యోధులను మనం ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మనందరం అటువంటి మహానుభావుల వారి ఆశయాల దిశగా అడుగులు వేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ?పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ సామాజిక న్యాయం రాజ్యాంగంలో ప్రాథమిక భాగంగా ఉండేలా జగ్జీవన్ రామ్ కృషి చేశారని కొనియాడారు. అంటరానివారికి సమానత్వం, హక్కుల కోసం నినదిస్తూ 1935లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. 50 ఏళ్ల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారని అన్నారు.బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకుంటూ, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ సమానత్వం, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన ప్రసంశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం.డీ. గయాజుద్దీన్, మునిసిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, బలిజిపేట మండలం యం.ఈ.ఓ ఎస్.సింహాచలం, మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు జి.గంగారాజు, ప్రెసిడెంట్ కె. సల్మాన్, సెక్రటరీ బి.రవికుమార్, రాష్ట్ర నాయకుడు పి. నారాయణరావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జి.ప్రభాకరరావు,సభ్యులు ఎన్.ప్రసాద్,ఆర్. వినయ్, కె.మౌన, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ సారధి పై వీడని నీలి నీడలు

## 2వ విడత జాబితాలో కూడా దక్కని ఫలితం

**పూసపాటిరేగ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** తెదేపా, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వంలో పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ సారథి ప్రకటనపై నీలి నీడలు కొమ్ముకున్నాయి. జనసేన తరుపున చల్లవాని తోట పంచాయతీకి చెందిన సర్పంచ్ ఆదిలక్ష్మి భర్త పతివాడ శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే లోకం నాగమధవి చైర్మన్ పదవి సిఫార్సు చేసినప్పటికీ రెండు విడతల్లోనూ చైర్మన్ పదవి ప్రకటించకపోవడంతో జనసేన పార్టీలో నిరాశ నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. జనసేన తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన లోకం నాగ మాధవికి, తెదేపా నేత, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు అనుచరులకు వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. ఎమ్మెల్యేగా లోకం నాగ మాధవి గెలిచిన తర్వాత తమను పట్టించుకోవడంలేదని తెదేపా నాయకులు చెబుతుండగా, తెదేపా నాయకులు తనను సంప్రదించి ఏ పని కావాలన్నా తాను వద్దంటానా అన్న రీతిలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పందిస్తూ వస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో కూడా తమను సంప్రదించకుండానే గ్రామాల్లో ఉన్న జనసేనకు పనులు ఇస్తున్నారని, తాము ప్రతిపాదించిన పనులకు పక్కన పెట్టడమేమిటంటే ఒకింత అసంతృప్తిగా ఉన్న తెదేపా నాయకులకు తాజాగా ఏఎంసీ చైర్మన్ గిరిని జనసేనకు చెందిన వారికే కేటాయించడంపై తెదేపా నాయకులకు మింగుడు పడడం లేదు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తన పార్టీకి చెందిన అనుచరుడుగా భావిస్తూ బీసీ రిజర్వేషన్ రావడంతో ఈ పదవి గాను చల్లవాని తోట పంచాయతీకి చెందిన పతివాడ శ్రీనివాసరావు పేరును సిఫార్సు చేశారు. దీనితో తెదేప నాయకులకు శ్రీనివాసరావు పేరును చైర్మన్ గిరికి సిఫార్సు చేయడంపై రుచించలేదు. దీనితో మార్కెట్ కమిటీకి డైరెక్టర్లు గా తెదేపా జనసేన భాజపా కు చెందిన వారు జాబితా ఇవ్వాల్సి ఉన్నప్పటికీ తెదేపా డైరెక్టర్ల జాబితా అధిష్ఠానానికి పంపేందుకు నిరాకరించడంతో 2వ జాబితాలో కూడా సారధి పదవి దక్కకుండా పోయిందంటూ జనసేన నాయకులు ఒకరినత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో తెదేపాకు కేటాయించాలని ఇప్పటికే నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన కొందరు నాయకులు రాజధానికి వెళ్లి అక్కడ అధిష్ఠానం వద్ద సంప్రదించినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యేగా జనసేన పార్టీకి చెందిన లోకం నాగమది ఉన్నప్పుడు మిత్ర ధర్మంలో భాగంగా కనీసం నామినేటెడ్ పదవి అయినా తమకు కేటాయించాలని తెలుగు తమ్ముళ్లు పట్టుబడుతున్నారు. అందుకే ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పతివాడ శ్రీనివాసరావు పేరును సిఫార్సు చేసినప్పటికీ తెలుగు తమ్ముళ్లు అడ్డుపడడమే అందుకు కారణమని చెబుతున్నారు. పూసపాటిరేగ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ జనరల్ కు కేటాయించినప్పటికీ తెదేపా నాయకులు బీసీ జనరల్ ను మహిళా రిజర్వ్ కు మార్పు చేశారన్నది జనసేన నాయకుల ఆరోపణ. ఇప్పటికే జిల్లాలో మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవులన్నింటినీ కూటమి ప్రభుత్వం ప్రకటించగా ఒక్క పూసపాటిరేగ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అధికారికంగా ప్రకటించకపోవడంపై కూటమి నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన జనసేన, తెదేపాకు చెందిన ఇరు పార్టీల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇదే విషయాన్ని జనసేన కు చెందిన నాయకులు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వద్దకు వెళ్లి చెప్పుకుందాం అంటే ఎమ్మెల్యే అమెరికా పర్యటనలో ఉండడంతో జన సైనికులకు ఏం చేయాలో అంతుపట్టడం లేదు. తెదేపా నాయకులు మాత్రం తమ పట్టును మరింత బిగించి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిని తమ పార్టీకే చిందేలా అధిష్ఠానం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు గట్టి ప్రయత్నాలనే చేస్తున్నారు. మరి మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న తెదేపా, జనసైనికులు ఎవరు కైవసం చేసుకుంటారో వేచి చూడాల్సిందే.




# నేడు తోటపల్లి శ్రీకోదండరామ స్వామి కళ్యాణం



**గరుగుబిల్లి ,ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భముగా ఆదివారం తోటపల్లి శ్రీకోదండరామ స్వామి ఆలయంలో శ్రీసీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవ మును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఈమేరకు ఉదయం శ్రీరామ సుప్ర భాతసేవ, ఆరాధన మంగళశాసన ములు,తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీఅఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్తముడు, వేదాంత వేద్యుడు, దేవాదిదేవుడైన,శ్రీసీతా రామ స్వామివారి కళ్యాణ మహోత్స వమును ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు అతి వైభవంగా నిర్వ హించడం జరుగుతుందని దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మవారికి , ఉత్సవమూర్తులకు మరియు అర్చకస్వాములకు ,దీక్షవస్త్రములు, మరియు పూజా సామాగ్రిని బొబ్బిలికి చెందిన జయంతి మోహన వెంకటశేషాచలపతిరావు, లక్ష్మి దంపతులు అందజేస్తున్నారని తెలిపారు. భక్తులు తమ గోత్రనామా లతో శ్రీస్వామి వారి కళ్యాణం జరిపించుకోదలచిన వారు 500 రూపాయలు నగదును దేవస్థానం అధికారులకు చెల్లించి శ్రీ స్వామివారి కళ్యాణం జరిపించుకోవాలని కోరారు.కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీక రించాలని ఈవో సూర్య నారాయణ పేర్కొన్నారు

# దళాయివలసలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దలాయివలస గ్రామ పంచాయతీలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామంలోని ఆయావీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగిస్తున్నా రు.పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించడం జరుగు తోంది. అదేవిధంగా పక్కాకాలు వల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామ పంచాయితీ సర్పంచ్ గులిపల్లి నారాయణమ్మ,గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల వెంకట కురిమి నాయుడులు తెలిపారు. గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతు న్నామన్నారు.పంచాయతీ పరిధిలో రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన అనంతరం బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయడం జరుగుతుందని తెలి పారు.ఎప్పటికప్పుడు పారిశుధ్య మెరుగుపరచడంతో పాటు పిచ్చి మొక్కలు తొలగించడం వల్ల దోమ లు వృద్ధి చెందకుండా ఉంటాయని సర్పంచ్ నారాయణమ్మ, కార్యదర్శి కురిమినాయుడులు తెలిపారు.

# పేద ప్రజల పెన్నిధి బాబూ జగజ్జీవన్ రామ్



రామభద్రపురం, మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో డాక్టర్ బాబు జగజీవన్రావు 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైవేరోడ్డుపై ఉన్న జగజీవన్రావు విగ్రహానికి మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజీవన్రావును అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఆయన లాంటి నాయకులు నిస్వార్థంతో సమాజాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. స్వేచ్ఛా, సమానత్వం సాధనకు, అంటరానితనం నిర్మూళనకు ఆయన చేసిన సేవలు శ్లాఘనీయమని అన్నారు. భూసంస్కరణలు తీసుక రావడంలో ఆయన పాత్ర విశేషమన్నారు,. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిది పెంకి శేఖర్ బాబు, ఎంఆర్ పీఎస్ నాయకులు పెంకి సుధార్, ఆనందరావు, విశాఖ జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు రేజేటి అప్పారావు, మండల నాయకులు జై శిలరాజు, ఎస్.పాపారావు, యూత్ లీడర్ అశోక్, మండల ఎంఆర్పీఎస్ నాయకులు కిల్లాడ రాజు, పండు, చంటి, శివ, కే. అప్పారావు, వై. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** దివంగత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి నగర పంచాయతీ కమిషనర్ కె అప్పలరాజు, చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు తదితరులు పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. కేంద్ర రక్షణమంత్రిగా, హరిత ఉద్యమ పితామహుడిగా దేశానికి ఆయన ఎనలేని సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డైట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి




**నెల్లిమర్ల, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణ పరిధిలోని వేణుగోపాలపురంలో ఉన్న ప్రభుత్వ డైట్ కళాశాలలో లెక్చరర్లుగా డెప్యుటేషన్ పై పనిచేసేందుకు అర్హులైన ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి పగడాలమ్మ శనివారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 58 సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు. కళాశాలలో 6 సీనియర్ లెక్చరర్, 17 లెక్చరర్ మొత్తం 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. 16, 17 తేదీల్లో రాత పరీక్ష, 19న ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు జగ్జీవనరామ్



**బొబ్బిలి ఏప్రిల్ 5: మేజర్ న్యూస్:** భారత దేశం గర్వించదగ్గ ఆధునిక భారత నిర్మాతల్లో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు, క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్ అన్నారు. శనివారం రోటరీ ఆద్వర్యం లో గొప్ప దేశభక్తుడు,జాతీయ నాయకుడు,మానవీయ మూర్తి, భరతమాత ముద్దుబిడ్డ అయిన డాక్టర్ జగ్జీవన్ రామ్117 వ జయంతి నేపథ్యంలో స్థానిక ప్రధాన రహదారిలో ఉన్న జగ్జీవన్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం జె సి రాజు మాట్లాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికనే దేశ సమైక్యత సాధ్యపడుతున్నదని చాటి చెప్పిన గొప్ప జాతీయ వాది జగ్జీవనరాం అని అన్నారు. అహింసతత్వాన్ని పుణికి పుచ్చుకొని జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని దేశ రాజకీయాల్లో ఒక సరికొత్త నినాదం గా మారిన స్వాతంత్ర సమర యోధుడు జగ్జీవనరాం అని అన్నారు. అంటరాని తనం నిర్మూలనకు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి , వ్యవసాయ కూలీలు హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరనియం అన్నారు.స్వతంత్ర భారత దేశానికి ఉప ప్రధానిగా, దేశానికి మొట్టమొదటి కార్మిక మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం సామాజిక భద్రతకు పునాదివేసిన వారు, రైల్వే మంత్రిగా, దేశ రక్షణ శాఖ మంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు మహోన్నతం అని అన్నారు.వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాందీపాలికారని, నిరుపేదల ఆకలు తీ ర్చేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టి మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశ ప్రజల చేత బాబూజి అని పిలిపించుకున్న గౌరవం ఆయనకే దక్కిందని అలాంటి మహోన్నతమైన నాయకునికి భారత రత్న ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా వున్నదని వారు అన్నారు.

# ఘన జీవామృతంతో అధిక పంట దిగుబడి




**బాడంగి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** రైతులంతా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతంతో వ్యవసాయం సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై సత్యనారాయణ అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో బాడంగి కోడూరు గ్రామాల్లో ఘనజీవామృతమును తయారుచేసి రైతులందరికీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐ సి ఆర్ పి సుభద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డి గద బవలసలో 20 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు



**తెర్లాం ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్:** మండల పరిధిలోని డి గద బ వలస గ్రామంలో 20 మద్యం సీసాలతో వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై సాగర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నార న్న సమాచారం మేరకు శుక్రవారం రాత్రి దాడి చేసి అతను నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న మన్నారు. అక్రమంగా అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం బొబ్బిలి కోర్టుకు తరలించినట్లు ఎస్సై సాగర్ బాబు వివరించారు.

# అఖిలను పరామర్శించిన ఎమ్మెల్యే



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన అఖిల అనే అమ్మాయిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన విషయం తెలుసుకొని విజయనగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పరామర్శించారు.

# యువతిపై దాడి ఘటన బాధాకరం..
# బాధితురాలికి అండగా ఉంటాం



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:** ప్రశాంతమైన పల్లెల్లోనూ మహిళలపై దాడులు వంటి విష సంస్కృతి రావడం బాధాకరమని టీడీపీ జిల్లా నేతలు కిమిడి నాగార్జున, కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం గరివిడి మండలం శివరాం గ్రామంలో కోంద్రు అఖిల అనే యువతి మీద గుర్తు తెలియని వ్యక్తి కత్తితో పొడిచి పరారైన ఘటనపై నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం లో ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితురాలను టిడిపి నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు నాగార్జున, అప్పలనాయుడు మాట్లాడుతూ నిందితుడినికి కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మహిళలపై దాడులు చేసే వారి పట్ల కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు సువ్వాడ వనజాక్షి, కుమిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై కత్తితో దాడి.. డబ్బుకోసమేనా?

## పోలీసులు అదుపులో నిందితుడు



చీపురుపల్లి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: గరివిడి మండలం శివరాం గ్రామంలో పట్ట పగలే శనివారం దారుణం జరిగింది. ఇంట్లో ఇంటి పనులు చేసుకుంటున్న కోంద్రు అఖిల (18) పై గుర్తు తెలియని యువకుడు కత్తి తో దాడికి పాల్పడ్డాడు. యువకుని చేతి లో కత్తిపోట్లకు గురై రక్తం మడుగులో ఉన్న ఆమె అరుపులు విన్న సమీప నివాసితులు ఆమెను చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తొలుత తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయనగరం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. శివరాం గ్రామంలో సంచలనం సృష్టించిన సంఘటన వివరాలు స్థానికుల కదనం మేరకు ఇలా ఉన్నాయి. శివరాం గ్రామంలో నివసిస్తున్న అఖిల తల్లిదండ్రులు శనివారం కూలిపనులు కి వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో యువకుడు ముసుగు వేసుకొని ఇంట్లోకి ప్రవేశించాడు.ఇంటి పని చేసుకుంటున్న యువతి కడుపు లో బలంగా కత్తి తో దాడి కి పాల్పడ్డాడు. ఆమె కేకలు వేయడంతో ఒక్క సారిగా పరుగులు తీసాడు. పొలం పనులకు వెళ్లిన బాధిత యువతి తల్లిదండ్రులు జరిగిన సంఘటన సమాచారం తెలుసుకొని హుటాహుటిన ఇంటికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న కూతురుని చూసి ఒక్కసారిగా భయానికి లోనయ్యారు. కన్నీళ్లు దిగమింగు కొని రక్తపు మడుగు లో ఉన్న కన్న కూతురిని తోడ్కొని ఆసుపత్రికి వెళ్లారు. కాగా ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గ్రహించిన నిందితుడు యువతి ని బలత్కారం చేసేందుకు ఇంట్లో కి ప్రవేశించి ఆపై యువతి ప్రతి ఘటించడం తో కత్తి తో దాడికి ఉపక్రమించి ఉంటాడని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అలాగే ఈ దుస్సంఘట నకు ప్రేమ వ్యవహారం ఉంటుందేమోనన్న అనుమానాలు కూడా పలువురు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. కాగా నిందితుడు అదేగ్రామానికి చెందిన వ్యక్తి గా పోలీసులు గుర్తించారు. ఇప్పటికే పోలీసులు అదుపులో పలువురు అనుమానితులు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో వచ్చి నిందుతుడు ఆచూకీ కోసం ఆధారాలు సేకరించేందుకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.

# బాబు జగజ్జీవన్ రాయి జయంతి వేడుకలు



**రామభద్రపురం ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్:** డాక్టర్ బాబు జగజ్జీవనరాయ్ గారి జయంతి సందర్భంగా పూలమాలతో ఘన ముగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాజాన చిన్నయ్య వైఎస్ఆర్సిపి స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ కార్యదర్శి అలాగే బొబ్బిలి మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కుప్ప రమేష్ పీఆర్ డిపార్ట్మెంట్ రామభద్రపురం మరియు బాడింగి.అలాగే మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప కోశాధికారి బొద్దూరు శ్రీనివాసరావు గారు పంచాయతీ కార్యదర్శి రామభద్రపురం మండలం మాల ఉద్యమ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ ఏగోటి మురళీ గారు తదితరులు పాల్గొన్నారు రాజాన చిన్నయ్య గారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రాయి గారు భారతదేశానికి మొదటి ఉప ప్రధాని మొదటి దళిత నాయకుడు జాతీయ నాయకుడు ఇలాంటి నాయకులు యొక్క త్యాగ ఫలాలు నేడు మనము అనుభవిస్తున్నాము కావున వారి యొక్క జన్మదిన జ్ఞాపకం చేసుకొనుట ఎంతైనా మనందరి భాగ్యము అని తెలియజేసారు

# భావి తరాలకు స్ఫూర్తి దాయకం బాబూ జగ్జీవన్ రామ్

**ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**
**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**



పలాస,ఏప్రిల్ 05,మేజర్ న్యూస్.

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భావి తరాలకు స్ఫూర్తి దాయకం అని,ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. కాశీబుగ్గ సంత మైదానం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి,దళిత నాయకులతో కలసి ఎమ్మెల్యే గౌతు శిరీష పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు.తొలి ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.స్వతంత్ర సమరయోధుడు గా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షత తో అఖండ భారతావనికి విశేషసేవలు అందించిన మహాను భావుడన్నారు.ఓటమి ఎరుగని నాయకుడుగా ఆయన జీవితం భావితరాల వారికి ఆదర్శం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు,లొడగల కామేశ్వరరావు, మలి పెద్ద నరేంద్ర కుమార్,గురిటి సూర్యనారాయణ,డొక్కారి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా,బడ్డ నాగరాజు, మల్లా శ్రీనివాసరావు,గాలి క్రిష్ణారావు,కొండె నర్సింహులు, కొరికాన శంకర్,అంబటి క్రిష్ణమూర్తి, కొవ్వూరు సురేష్,నాబిల్లి శ్రీనివాసరావు,బిజెపి నాయకుడు పాలవలస వైకుంఠ రావు,దళిత నాయకులు ఉర్నాన. అప్పలరాజు,మీల.జోగారావు,సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# 8న విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 8వ తేదీన విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం ( క్యాంప్ కోర్ట్ ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస పట్టణం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న తొగరాం సెక్షన్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కన్స్యూమర్ గ్రీవెన్స్ స్ ఫారం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వినియోగదారులకు విద్యుత్ పై ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తెలియజేసి పరిష్కారం పొందగలరని సూచించారు. క్యాంపు కోర్టు కార్యక్రమం అనంతరం ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్యాంపు కోర్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

# టెక్కలి ఆర్డీఓకు మూకుమ్మడిగా కర్లెమ్మ రైతులు పిర్యాదు.



కొత్తూరు ఏప్రిల్ 05(మేజర్ న్యూస్)

**ఈ రోజు నుండే రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు.**
**రైతులు అగ్రహం చూసి అధికారులపై మండిపడిన ఆర్డీఓ.**
**కర్లెమ్మ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ.**

కొత్తూరు వన్ సచివాలయం లో సర్పంచ్ పడాల కృష్ణవేణి అధ్యక్ష తన ఏర్పాటు చేసిన రీసర్వే గ్రామసభకు హాజరైన టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తికి గతంలో నిర్వహించిన సర్వేలో జరిగిన అక్రమాలు పై కర్లెమ్మ గ్రామ రైతులు మూకుమ్మడి గా పిర్యాదు చేశారు. గతంలో నిర్వహించిన సర్వేలో ఒకరి పేరు మీద ఉన్న భూములు మరొకరి పేరున, భూమి లేనివారి పేరుతో భూములు ఉన్నట్లు నమోదు చేశారని ఆధారాలు చూపిస్తూ పిర్యాదు చేశారు.గతం లో పనిచేసిన వీఆర్వో , వియస్, లు అక్రమాలకు పాల్పడ్డారని రైతులు ఆర్డీఓ ఎదుట రైతులు తమగోడు విన్న వించారు. రికార్డులు సరి చేయాలని రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని అన్నారు. తన భూమికి ముటేషన్ చేయాలని దరకాస్తు చేసి నాలుగైదు సంవత్సరాలు అయినా ఇంతవరకు చేయలేదని గేదెల మన్మధరావు అనే రైతు ఆర్డీఓ కు ఆధారాలతో పిర్యాదు చేశారు. కర్లెమ్మ రెవిన్యూ లో సుమారు 1200 ఎకరాల విస్తీర్ణం ఉండగా ఎనిమిది వందల ఎకరాలకు సంభందించి సర్వే లో అక్రమాలు జరిగినట్లు గ్రామసభ లో రైతులు తెలిపారు. వీటి వలన వ్యవసాయ రుణాలు తీసుకోవాలన్న ఇ కే వైసీ చేయాలన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఖరీఫ్ ధాన్యం ఈ ఏడాది అమ్ముకోలేక ప్రైవేట్ వ్యాపారుల కు అమ్మాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు వెల్లడించారు. రైతులు పిర్యాదులు స్పందించిన ఆర్డీఓ మాట్లాడుతూకర్లెమ్మ గ్రామసభలో ఎన్ని ధరకాస్తులు వచ్చాయని,అక్రమాలు సరిదిద్దాలని వచ్చిన ధరకాస్తులు ఎన్ని అని సంబంధిత వీఆర్వో, వియస్ లను ప్రశ్నించగా సమాధానం చెప్పక పోవడంతో వారిపై ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పరిధి తొమ్మిది మండలాలుండగా ఒక్క కొత్తూరు మండలంలో ఎక్కువ రెవిన్యూ పిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు. మంత్రిగారి నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలు ఉండవని అన్నారు. గతంలో సర్వే చేసిన సమయంలో డేటా ఎంట్రీ లో పలు సమస్యలు వచ్చాయని అన్నారు. కర్లెమ్మ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మళ్లీ రీసర్వే చేస్తామన్నారు. ఇందుకోసం మండలంలో ఉన్న సర్వేయర్ లను వినియోగిస్తామన్నారు. కొత్తూరు, గురండి గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సర్వే నిర్వహించే రోజున రైతులకు నోటీసులు జారీచేస్తామన్నారు. దీనిని రైతులు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. గతం అక్రమాలు పై ఆరోపణలు వచ్చిన వియస్, వీఆర్వో, డెప్యూటీ తహసీల్దార్ పై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో డివిజనల్ సర్వేయర్, డిటి భీమారావు, మండల సర్వేయర్ గవరయ్య , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామక్షేత్రంలో ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: మండలం ఊడికలపాడు గ్రామ శ్రీరామక్షేత్రంలో కోటబొమ్మాళి ఆర్యాసమాజం వారిచే శనివారం ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రెండువ రోజు వందలాది మంది భక్తులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అలాగే భగవద్గీత ప్రవచనాలు భక్తులకు వివరించారు. రాత్రి 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





## నిజాలు నిగ్గు తేల్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

**టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు.**

**పాత్రధారులు,సూత్రధారుల పై దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి.**

**పలాస ఎమ్మెల్యే ఎదుట**
**కన్నీటి పర్యంతమైన బాధిత కుటుంబం.**

పలాస,ఏప్రిల్ 05,మేజర్ న్యూస్.

పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం, నువ్వలరేవు గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ బైనపల్లి రఘు మృతి అంశంలో ఆయన కుటుంబీకులకు పలు అనుమానాలున్నాయని శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు అన్నారు.ఈ అంశంపై కేసును పునర్విచారణ జరిపించాలని కోరుతూ కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ కు టీడీపీ నాయకులతో కలసి శనివారం విజ్ఞప్తి చేశారు.అనంతరం విఠల్ రావు మాట్లాడుతూ ఇటీవల మృతుని కుటుంబీకులు ఎమ్మెల్యే శిరీషని కలుసుకుని తమ గోడును వెలిబుచ్చినట్టు చెప్పారు.ఈ నేపథ్యంలో రఘు మరణం వెనుక తమకు ఎన్నో అనుమానాలున్నాయని,మళ్లీ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు.2024 ఏప్రిల్ 4న తమ గ్రామ సమస్యపై అప్పటి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో చర్చించేందుకు ఆయన కార్యాలయానికి వెళ్లి మాట్లాడారని,ఈ క్రమంలో ఇరువురి మధ్య అభిప్రాయబేధాలు వచ్చి అప్పటి మంత్రితో రఘు విభేదించారని కాశీబుగ్గ సిఐ సూర్య నారాయణ కు వివరించారు.అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రఘు శవమై కనిపించాడని, కుటుంబీకులు పలు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అప్పలరాజు పోలీసులను మభ్య పెట్టి కేసును నీరుగార్చేశారని ఆరోపించారు.రఘు మృతిపై గతంలో పలుమార్లు పోలీసులను సంప్రదించినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక,ప్రస్తుత ఎమ్మెల్యే శిరీష ద్వారా తమకు న్యాయం జరుగుతుందని వచ్చారని, ఈ కేసును పునర్విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరినట్టు చెప్పారు.రఘు మృతి హత్యా? హత్య అయి ఉంటే ఇందులో పాత్రధారులు, సూత్రధారుల ఆట కట్టించాల్సిన అవసరముందన్నారు.నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ఎదుట బహిర్గతం చేయాలని విఠల్ రావు కోరారు. ఆయనతో పాటు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కుత్తుం లక్ష్మణ్ కుమార్,పుచ్చ ఈశ్వరరావు,వజ్రపుకొత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు తదితరులున్నారు

## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన తిలక్



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎత్తురాళ్లపాడు గ్రామ ఉప సర్పంచ్ తమ్మినేని కనకారావు తండ్రి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ శనివారం పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జడ్పిటిసి దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతరావు హేమసుందర్‌రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు , బీసీ సెల్ అధ్యక్షులు పేడాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ తలగాన గణపతి మాస్టారు, మండల వైసీపీ యువజన అధ్యక్షులు మెండ జగన్, సీనియర్ కార్యకర్తలూ కూన దాలప్ప, నగరంపల్లి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు

# 14న పెంటమాంబ అమ్మవారి వార్షిక పండుగ

గాజువాక ,ఏప్రిల్ 5 ,మేజర్ న్యూస్

పెదగంట్యాడ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం పెంటమాంబ అమ్మవారి వార్షిక పండుగ అనుపు ఏప్రిల్ 14న జరగనున్నదని నిర్వాసిత గ్రామాల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం నాడు పెంటమాంబ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నెల్లిముక్కు గ్రామపంచాయతీ, పెదగంట్యాడ పునరావాస కాలనీ ఆరాధ్య దేవతలు వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభించమన్నారు. ఉగాది జరిగిన 15వ రోజునాడు వచ్చిన సోమవారం పెంటమాంబ అమ్మవారి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని దాని ప్రకారంగా ఏప్రిల్ 14న పెంటమాంబ అమ్మవారి పండగ జరుపుకుంటున్నామన్నారు. ఏప్రిల్ 2 నుంచి దుర్గ మాంబ ఘటాలు పూజా కార్యక్రమం ప్రారంభం అయ్యాయని 3వ తేదీ నుంచి ఘటాలను పురవీధుల్లో ఊరేగిస్తున్నామని, 5వ తేదీన మహాశక్తి అమ్మవారి అనుపు ఉత్సవం, 6న భూలోకమాంబ అమ్మవారి అనుపోత్సవం, 7న కుంచమాంబ ఘటాలు, 8న కుంచుమాంబ అమ్మవారి ఘటాల ఊరేగింపు, 9వ తేదీన దుర్గమాంబ అసర్లు , తొలి ఏళ్లు, 10 న దుర్గ మాంబ అమ్మవారి అనుపు, 12వ తేదీన శక్తి అమ్మవారి అనుపు ఉత్సవం, 13వ తేదీన మరిడిమాంబ అమ్మవారి అనుపోత్సవం జరుగుతుందన్నారు. 14వ తేదీన పెంటమాంబ అమ్మవారి అనుపు పండుగ మహోత్సవం పురస్కరించుకొని వేకువజాము 1గంట నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణ, దేవి హోమము, పూర్ణాహుతి, దీక్ష విరమణ సాయంత్రం వివిధ రకాల జానపద నృత్య సంగీత సమ్మేళనములతో బండ్ల వేషాలు వేలాది



భక్తజన సందోహములు నడుమ బాణాసంచాలతో ఊరేగింపు అనుపు ఉత్సవం జరగనున్నదని అదేవిధంగా 15వ తేదీన కుంచుమాంబ అమ్మవారి అనుపు, 21న పెంటమాంబ అమ్మవారి మారువారం, 22న కుంచుమాంబ అమ్మవారి మారువారం పండగతో పెంటమాంబ అమ్మవారి వార్షిక మహోత్సవాలు ముగిస్తాయని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ అప్పలరెడ్డి, గోందేశీ సత్య రావు, యేల్లేటి శ్రీనివాసరావు, గంట్యాడ పైడిరాజు, మొల్లి రమణ, పిట్ట కుంచరావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి, పాల అప్పారావు,పాల అప్పలరెడ్డి, ఎంపడ గోవింద రెడ్డి, సుమన్, పూడి హరీష్, నీలాపు పరదేశీ ,పాల భూలోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

విశాఖపట్నం మేజర్ న్యూస్:

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనియం అని అన్నారు. ప్రతి ఒక్కరు అతన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తోట రత్నం , పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ , ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్ , ఎన్ అప్పారావు , అనసూరి మధు , బోడ్డేపల్లి లలిత, జి.ఆది నారాయణ , సనపల కిర్తి, మూల అప్పారావు , గాడి సత్యం , తాతినేని శ్రీనివాసరావు, గణగళ్ళ సత్య , వాసుపల్లి రామ్ కుమార్, అప్పారావు, జనార్ధన్ తది తరలు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంత్సోవం



అక్కయ్యపాలెం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్

మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని శ్రీ బాబూ జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమం ఎస్సీ విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలు మాల తో బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్యవేక్షికులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చంద్ర, పార్టీ ముఖ్య నాయకులు కొండా రాజీవ్ గాంధీ, జహీర్ అహ్మద్ జిల్లా అధికార ప్రతినిధులు అహ్మద్, మొల్లి అప్పారావు , అల్లంపల్లి రాజు బాబు , జిల్లా కమిటీ సభ్యులు మంచా మల్లేశ్వరి, పత్తివాడ కనకరాజు, జిల్లా అనుబంధ విభాగా అధ్యక్షులు పెడాడ రమణి కుమారి , మారుతి ప్రసాద్, కర్రీ రాంరెడ్డి, సేనాపతి అప్పారావు, దేవరకొండ మార్కండేయులు, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, కో సభ్యులు ఎం.డి షరీఫ్ , పార్టీ నాయకులు బొండా శీను, పత్తిపాడు వెంకటలక్ష్మి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ వారి మారువారోత్సవ మహోత్సవంలో పాల్గొన్న... కోరాడ

భీమునిపట్నం, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ : భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ వారి మారువారోత్సవ మహోత్సవము సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వచనాలు తీసుకొని భక్తుల కొరకు తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన వీఆర్ఎస్ ఈవెంట్స్ వారిచే డాన్స్ హంగామా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి విచ్చేసి ఉత్సవ కమిటీ వారు చేసిన సన్మాన సత్కారాన్ని అందుకొని స్పాన్సర్ చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోరాట రాజబాబువారితో పాటు నియోజకవర్గ నాయకులు, ఉత్సవ కమిటీ నాయకులు, తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# 'దీర్ఘసుమంగళీభవ'.. ఏప్రిల్ 7న ప్రారంభం,

విశాఖపట్నం,మేజర్ న్యూస్ ఏప్రిల్ 05 : ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియల్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైందని. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ 'దీర్ఘసుమంగళీభవ'. అని మీడియా ప్రతినిధి తెలిపారు.అమ్మమ్మ అమర్నాథ్ యాత్ర కలను సాకారం చేసేందుకు అహల్య చేసే ప్రయత్నం, విధికి బలైన అహల్య, ఇంద్ర జీవితాలతో ఈ కథ ముడిపడి ఉంటుందని బంధాలు, బంధుత్వాల మధ్య ఉద్వేగభరితంగా సాగే సీరియల్'దీర్ఘసుమంగళీభవ' ఏప్రిల్ 7న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంటలకు, జీ తెలుగులో ప్రసారం అవుతుందని అన్నారు.ప్రతిభావంతులైన నటీనటులు, కుటుంబ నేపథ్యంతో సాగే కథాంశంతో వస్తున్న దీర్ఘసుమంగళీభవ జీ తెలుగు ప్రేక్షకులకు చక్కని అనుభూతినిస్తుందనడంలో సందేహం లేదని. ఈ సీరియల్లో మహీ గౌతమి, ప్రతాప్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, పవన్ రవీంద్ర, శ్రీలక్ష్మి, జాకీ, ఆశా రాణి, సుమిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారన్నారు. కొత్త సీరియల్ దీర్ఘసుమంగళీభవ ప్రారంభంతో జీ తెలుగు ఇతర సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు జరగనున్నాయి. సోమవారం నుంచి శనివారం వరకు ముక్కుపుడక సీరియల్ మధ్యాహ్నం 12 గంటలకు, సీతే రాముడి కట్నం సీరియల్ మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు.

# మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన.

డుంబ్రిగుడ, ఏప్రిల్ 05 మేజర్ న్యూస్:-

ఈనెల 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా సభ ప్రాంగణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న సోమవారం అరకు లోయలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఉందన్నారు. అనంతరం డుంబ్రిగూడ మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటిస్తారన్నారు. మండల వ్యాప్తంగా 120 బీటి రోడ్లు మంజూరయ్యాయని, ప్రధానంగా చాపరాయి నుంచి పెదపాడు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరయిందని బీటి రోడ్డు శంకుస్థాపన ఉప ముఖ్యమంత్రి చేస్తారని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రసంగ సభ కార్యక్రమం ఉంటుందని ప్రసంగ సభ ప్రాంగణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

పాయకరావుపేట, ఏప్రిల్ 5 మెజర్ న్యూస్:

పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం భారత మాజీ ఉప ప్రధాని, దళిత జనోద్ధారకుడు, సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... దేశ పురోభివృద్ధికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ, పార్టీ ఎస్ సి సెల్



మండల అధ్యక్షులు ఏడిద సురేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎస్ సి నాయకులు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు, పార్టీ టౌన్ సెక్రెటరీ ముంజులూరి దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ ఎస్ సి నాయకులు సలికే చిన వెంకటరమణ, సలికే గోవిందు, గంపల శ్రీను, ఇమ్మిలి దుర్గాప్రసాద్, శీకోలు కొండబాబు, కడింపల్లి రాజుబాబు, పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు, బంగారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డాదిలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి

బుచ్చియ్యపేట, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:-

మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం వడ్డాది జంక్షన్ అరుంధతి కాలనీలో ఘనంగా నిర్వహించారు.జగజ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘసంస్కర్తగా,స్వాతంత్ర సమరయోధుడిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఉప ప్రధానిగా తన పరిపాలనా దక్షతతో దేశ ప్రజల మన్ననలు పొందారన్నారు.మంచాల గోవిందరావు, తలారి శంకర్, సిరిగిరి శెట్టి రాజా,ఇంటి జగన్నాధం,మాజీ ఎంపీటీసీ సురాతి పేరమ్మ, కండెల్లి వరహాలు, ఎలకా సీతారామయ్య, దండి లక్ష్మణ్ కుమార్, నేతల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## సీతయ్యపేట లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్



బుచ్చియ్యపేట, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:-

మండలంలో సీతయ్యపేట పంచాయతీలో శనివారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ వజ్రపు ఇందిరా శ్రీనివాస్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. జెసిబితో కాలువలు పూడిక తొలగించి శుభ్రం చేశారు. రోడ్డుపక్క చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

## దిబ్బిడిలో దాతలు సహాయంతో 12 సిమెంట్ బెంచీలు ఏర్పాటు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:- మండలంలో దిబ్బిడి గ్రామంలో దాతలు సహాయంతో 12 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. పంచాయితీ కార్యాలయం, బుద్ధుడు, ఎన్టీఆర్ విగ్రహాలు వద్ద, ప్రధాన కూడళ్ళలో వీటిని ఏర్పాటు చేశారు. త్వరలో మరో 23 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయనున్నారు. సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, దాతలు మాజీ ఎంపీటీసి జి.శ్రీనివాస్, సేనాపతి శ్రీను, ముమ్మిన సూరిబాబు, నాగరాజు, ఉప సర్పంచ్ పైడిరాజు, పెదిరెడ్ల రాజు, గాలి సూరిబాబు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి

అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతిను ఏప్రిల్ 5వ తేదీన సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటూ దేశానికి అతను చేసిన సేవలను, హక్కుల కోసం అతను చేసిన పోరాటాలు నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ కోసం పనిచేయాలని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. అరుంధతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత సామాజిక కార్యక్రమాలను నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వారని, పార్లమెంట్ సభ్యులుగా 50 సంవత్సరాలు రికార్డు సృష్టించారని, అంటరాని వారిగా పరిగణించబడే సమాజానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగును స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి ఉప ముఖ్యమంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని 1986లో మరణించే వరకు పార్లమెంట్ సభ్యులుగా పని చేశారని, అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన దళిత ఐకాన్ హెూదాకు ఎదిగిన నాయకుడని అన్నారు. శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా అంటరానితనం నిర్మూలనకు, వెనుకబడిన వర్గాల ప్రభుత్వ ఉద్యోగాల రిజర్వేషన్ పొందేందుకు, ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో సీట్ల రిజర్వు కావడానికి విజయవంతమైన పాత్ర పోషించారని, ఆయన ఆశయ సాధన కోసం చేసిన పోరాటాలను సమాజంలో అన్ని వర్గాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు



వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, మల్ల శివన్నారాయణ, విల్లూరి రమణబాబు, కాండ్రేగుల రవీంద్ర, సారిపల్లి శ్రీనివాసరావు, విల్లూరి సత్తిబాబు, బుద్ద భువనేశ్వరావు, కొణతాల బాల, పేట్ల నాగేశ్వరరావు, పొలిమేర నాయుడు, బుద్ధ విశ్వనాథం, బిజెపి నాయకులు మారిశెట్టి భాస్కరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య...

కశింకోట, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:



సమాజంలో నేడు చాలామంది పిల్లలు చదువు, తమ భవిష్యత్తు పట్ల దృష్టి పెట్టకుండా వెర్రి మొర్రి ఆలోచనలతో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు.తాము అనుకున్నది నెరవేరకపోతే మరణమే శరణ్యం అనుకుంటూ ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. లేదా మరొకరు చేతిలో మరణం కొనితెచ్చుకుం టున్నారు.అలాంటి సంఘటనే మండలం లోని నర్సింగ పల్లిలో జరిగింది.పదవ తరగతి విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బంధువుల అందించిన వివరాలు ప్రకారం మండలంలోని నరసింగపల్లి జడ్పీహెచ్ హైస్కూల్లో చదివిన పదవ తరగతి విద్యార్థిని పిల్లిబోయిన బోలా శుక్రవారం తమ ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బోలా తల్లిదండ్రులు వరహాలు, దుర్గ మండలంలోని త్రిపురవాణి పాలెం గ్రామస్తులు వారు కొన్ని సంవత్సరాల నుండి

**పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు..**

**ఇది హత్య... ఆత్మహత్య పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు**

నరసింగపల్లి జంగాల కాలనీలో నివాసముంటున్నారు. వారికి ఒక కుమారుడు జాన్ అభిషేక్, అమ్మాయి బోలా వరహాలు కళాసిగా పని చేస్తున్నాడు . అతని భార్య దుర్గ బ్రాండ్ ఎక్స్ లో పనిచేస్తుంది. బోలా పదవ తరగతి జడ్.పి.హెచ్ స్కూల్లో చదివి పరీక్షలు రాసింది. మరి ఏమైందో ఏమో శుక్రవారం మధ్యాహ్నం తన ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించింది. సాయంత్రం బ్రాండేక్స్ నుంచి వచ్చిన తల్లి చూసేసరికి కూతురు ఆత్మహత్య చేసుకుని ఉంది. వెంటనే తల్లిదండ్రులు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోలా మృత దేహాన్ని పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం వంద పడకల ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆత్మ హత్యకు కారణం ప్రేమ వ్యవహారమే అని పలువురు అంటున్నారు. అయితే ఇది ఆత్మహత్య కాదని ఎందుకంటే చనిపోయే ముందు ఎవరైనా తలుపులు వేసుకొని చనిపోతారు గాని తలుపులు తీసుకొని టీవీ కూడా ఆన్ చేసి ఉండగా చనిపోవడం జరగదని ఇది ఆత్మహత్య కాదు హత్యా అని బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# బాల్య వివాహాల నివారణ పై అవగాహన

### - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

ఆరిలోవ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ జీవీఎంసీ, 13వ వార్డు ఏ .ఎస్.ఆర్ నగర్ ఎంపీపీ స్కూల్ దగ్గర గల అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నివారణ, స్కూల్ పిల్లలు డ్రాపౌట్ నివారణ కొరకు అవగాహన కార్యక్రమం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారిపై కఠిన చట్టాలను చేయాలని, ప్రతి విద్యార్థి బడికి వెళ్లేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు.బాల్య వివాహాలు,స్కూల్ పిల్లలు డ్రాపౌట్ నివారణ కొరకు ఐసిడిఎస్ అధికారులు,



ప్రజాపతినిధులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి టీచర్లతో వార్డులో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కమిటీ వార్డులో ఉన్న గ్రామ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్ర కొండ ధర్మారావు,వార్డు కార్యదర్శి వై.సురేష్ పార్టీ నాయకులు ఆడ్డూరి వెంకటరమణఅంగన్వాడి టీచర్లు, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజూ కొనసాగుతున్న క్వారీ కార్మికుల సమ్మె.

### కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన జనసాహితి జిల్లా అధ్యక్షులు శివాజీరావు.




అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: కొండలు పగలేసినం, బండలను పిండినం,మా నెత్తురు కంకరగా ప్రాజెక్టులు కట్టినం,సిరి ఎవడిదిరో! శ్రమ ఎవడిదిరో!! అని కవి చెరబండరాజు రాసినట్టు కార్మికులు శ్రమ చేయనిదే అభివృద్ధి లేదు అని కానీ యజమానులు కోట్లు గడిస్తున్నారు అని జనసాహితి జిల్లా అధ్యక్షులు శివాజీరావు అన్నారు. గత ఐదు రోజులుగా బవులవాడ పంచాయతీ శివారు దర్జీ నగర్ వద్ద క్వారీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించి సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. కార్మికులు శ్రమని యజమానులు దోచుకుంటున్నారు అని అన్నారు. ప్రాణాలకు తెగించి కష్టపడి క్వారీల్లో పని చేస్తున్నా 5 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా పట్టించుకోవడం లేదంటే వారికి కార్మికులంటే ఎంత చిన్న చూపో అర్థమవుతుంది అన్నారు. రోజురోజుకి నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, కాబట్టి కార్మికులకు వేతనాలు పెంచకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. మీరు సంఘటితంగా పోరాడండి అని కచ్చితంగా మీ కూలి రేట్లు, వేతనాలు సాధించుకుంటారని మీకు అండగా జన సాహితిగా మేము నిలబడతామని కార్మికులకు భరోసాని ఇచ్చారు. క్వారీ కార్మిక సంఘం నాయకులు శానాపతి అప్పలనాయుడు, చింతల రమేష్, ఏ.అప్పలనాయుడు, లింగ, సిహెచ్ చిన్నారావు, చవితిన నూకరాజు, గొర్రపల్లి తాతబాబు తదితరులు సమ్మె కు నాయకత్వం వహిస్తున్నారు. అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కోన మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కార్మికులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోలమాంబ అమ్మవారి రాట



ఆరిలోవ, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ న్యూస్ జీవీఎంసీ, 9 వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి పంచ రాత్రి జాతర మహోత్సవాలు సందర్భంగా ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు చేతులు మీదుగా ఆలయ ప్రధానార్చకులు భైరవ బొట్ల రమేష్ శర్మ వేదమంత్రాల మధ్య అమ్మవారి పండగ రాటను ఘనంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అక్క రమాని వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 11 నుంచి 15 వరకు ఘనంగా జరుపుటకు అమ్మవారి పండగరాటను వేసామని , ఐదు రోజులపాటు అమ్మవారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు, రాత్రి 7 నుంచి ప్రతిరోజు సంస్కృతిక కార్యక్రమాలు, 15 న అమ్మవారి పండుగ (పరస ), రాత్రి 8 గంటలకు అమ్మవారి మాలలు ధరించిన భక్తులచే అగ్నిగుండం తొక్కుట, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా వాలంటరీలను ఏర్పాటు చేశామని , ఎండలు విపరీతంగా ఉండడంతో ఆలయనికి వచ్చే భక్తులకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు , ఆలయ కోశాధికారి కంచు మూర్తి శ్రీను (పోలమాంబ శ్రీను ), బమ్మిడి మహేష్, రొంగలి కృష్ణ, సీర వినయ్, ఎర్ర సంతోష్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచు ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్:

: నాణ్యమైన వైద్యంలో శ్రీకాకుళం పట్టణంలోని మంచు ఐ కేర్ నేత్ర చికిత్సలో మంచి ఫలితాలు కనబడుస్తుందని ఇటువంటి హాస్పిటల్స్ శ్రీకాకుళంలో ఉండడం ఇక్కడ ప్రజల అదృష్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని బలగలో నూతనంగా నిర్మించిన మంచు ఐ కేర్ హాస్పిటల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నియోజకవర్గంలో ఇటువంటి టెక్నాలజీతో కూడిన ఐ కేర్ ఉండడం చాలామంది కంటి జబ్బులతో బాధపడే వారికి గతంలో దూర ప్రాంతాలు వెళ్లేవారని, నేడు ఆ పరిస్థితి లేదని ఇటువంటి ఆధునిక టెక్నాలజీతో ఐ కేర్ ఏర్పాటు చేయడం గతంలో విశాఖపట్నం ఇటువంటి అధునాతన టెక్నాలజీ శ్రీకాకుళంలో ఉండడం విశేషమని అందరు వినియోగించుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రధాన మురుగు కాలువ సమస్య పరిష్కారం.



కొత్తూరు ఏప్రిల్ 05(మేజర్ న్యూస్) కొత్తూరు, హిరమండలం మండలాల పరిధి లో ఆర్ అండ్ బి రోడ్లు కు ప్రధాన మురుగు కాలువల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 90లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు తెలియజేశారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి నివగాం యస్ సి వీధి వద్ద హడ్డుబంగి -పాలకొండ రహదారి మీద నుండి మురుగు నీరు పరిష్కారానికి 31/720 కిలో మీటరు నుండి 32/0 వరకు కాలువ నిర్మాణానికి 39 లక్షల రూపాయలు, అలికాం బత్తిలి ఆర్ అండ్ బి రోడ్డు కు యస్ సి బాలుర హాస్టల్ వద్ద 49/8 కిలోమీటరు నుండి 50/4 వరకు కాలువ నిర్మాణానికి 26లక్షలు, హిరమండలం మండలం లో అలికాం బత్తిలి రహదారికి 32/4-6 లో కాలువ నిర్మాణం కోసం 25 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మురుగు నీరు సమస్య పరిష్కారానికి ఆందోళనలు, ధర్నాలు చేపట్టినా పట్టించుకోలేదని , ప్రజలు ఇబ్బందులు గుర్తించుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే శాసన సభ్యులు మామిడి గోవిందరావు, రాష్ట్ర , కేంద్ర మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్నాయుడు చొరవతో నిధులు మంజూరు చేశారని అన్నారు. సమస్య పరిష్కరించినందున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కాలువలు నిర్మాణం వల్ల శాశ్వత పరిష్కారం లభించిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.



## దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

### నూతన భవనం మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం..

శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్:

దివ్యాంగుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.జిల్లా కేంద్రంలో భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం ప్రాంగణంలో పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్షా అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాలు, కేంద్రం పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలిసి పంపిణీ చేశారు. దివ్యాంగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.నూతన భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ కు సూచించారు.కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జలజీవన్ మిషన్ త్వరిత గతిన పూర్తి చేయాలి.

### ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను కోరిన పలాస ఎమ్మెల్యే శిరీష .



పలాస, ఏప్రిల్ 05,మేజర్ న్యూస్.

జలజీవన్ మిషన్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి,ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ద్వారా తాగునీటిని అందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఇషాన్ బాషాకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.శ్రీకాకుళంలోని ఆర్ డబ్ల్యూ ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీష అధికారులను శనివారం కలిశారు.పలాస నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కేవలం 19 పంచాయితీల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయని,ఆ సమయంలో పనులు సక్రమంగా సాగలేదన్నారు.అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తోందని,మిగిలిన గ్రామాల్లో కూడా పనులు పూర్తి చేసి తాగునీటిని అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.గుత్తేదారులతో మాట్లాడి పైప్ లైన్ పనులను వేగవంతం చేసి వేసవి ఎద్దడిని అధిగమించేందుకు తాగునీటిని అందించాలని వారిని కోరారు.అలాగే డీఈ సూర్యనారాయణ,జలజీవన్ ప్రాజెక్టు మెషిన్ డీఈ ఆశాలతను కలిసి సమస్యను ఎమ్మెల్యే శిరీష వివరించారు.ఈమెతోపాటు తెదేపా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు ఉన్నారు.

## "సీతారాముల ప్రేమ, లక్ష్మణుడి విధేయత, భరతుడి త్యాగం,

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ..

శ్రీకాకుళం, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్:

"సీతారాముల ప్రేమ, లక్ష్మణుడి విధేయత, భరతుడి త్యాగం, హనుమంతుడి భక్తి ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాలి"అని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన వ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు . "శ్రీరామ నవమిని పురస్కరించుకుని అందరికీ సుఖసంతోషాలనూ, ఆరోగ్యాన్ని అందించాలి. ఆ..శ్రీరామ చంద్రమూర్తి కరుణ మీ కుటుంబంపై ఉండాలని.. ఈ శుభవేళ నిండు మనస్సుతో కోరుకుంటున్నాను" అని తెలిపిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



## మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

మెలియాపుట్టి. ఏప్రిల్ 5...మేజర్ న్యూస్

అట్టడుగు వర్గాల హక్కుల కోసం,సమాజంలో వారికి తగిన గుర్తింపు కోసం తన జీవితాన్ని త్యాగం చేసి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగజ్జీవన్రామ్ అని జనసేన నాయకులు ప్రశాంత్ అన్నారు. మెలియాపుట్టి మండలం రట్టిని గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు.



నరసన్నపేట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన నరసన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ను కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా మమ్మల్ని నామినేట్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సంపూర్ణ విశ్వాసంతో నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్ జీవితం ఆదర్శప్రాయం



మెలియాపుట్టి. ఏప్రిల్ 5. మేజర్ న్యూస్

బహుజన బంధువు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ (బాబూజీ) జీవితం ఆదర్శప్రాయమని తాసిల్దార్ బి.పాపారావు అన్నారు. శనివారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధునిగా, గ్రామీణ కార్మిక ఉద్యమ నేతగా, సుధీర్ఘకాలం కేంద్రమంత్రిగా బాబూజీ సాగించిన ప్రస్థానం దేశ చరిత్రలో ఒక విశిష్ట అధ్యాయమని అన్నారు. రాజీలేని విలువలుగల పార్లమెంటేరియన్ గా ఖ్యాతిగాంచి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాము, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు

# వంశధార పూర్తి చేయకుండా అభివృద్ధి ఎలా...?

### సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే సిక్కోలు అభివృద్ధి

శ్రీకాకుళం, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్:

వంశధార ప్రాజెక్టు పూర్తి చేయకుండా శ్రీకాకుళం జిల్లా ఎలా అభివృద్ధి చెందుతుందని వామపక్ష నాయకులు, ప్రజా సంఘాలు సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర .వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. స్థానిక సుందరయ్య భవనంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో వంశధార ప్రాజెక్టు పూర్తి చేసి చివర భూముల వరకు రెండు పంటలకు నీ రు ఇవ్వాలని, వంశధార ఆధునికరణకు 1500 కోట్లు కేటాయించాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.మోహనరావు అధ్యక్షుత న జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలోవారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల్లో బిజెపి, టిడిపి కూటమి అధికారంలో ఉన్నదని వంశధార వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిషన్ మనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని దానిని కేంద్రంగజిట్ నోటిఫికేషన్ వేయించి నేరేడు వద్ద బ్యా రేజ్ ఎందుకు నిర్మించడం లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు గారిని వారు ప్రశ్నించారు. నేరడి బ్యారేజీ నిర్మించకపోతే రిజర్వాయర్ కు నీరు రాక ఒక పెద్ద చెరువుగా మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార రిజర్వాయర్ ద్వారా చివర భూముల వరకు రెండు పంటలకు నీరు ఇస్తే జిల్లాకు సంవత్సరానికి 2000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని తద్వారా ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వలసలు నివారించబడతాయని గోదావరి కృష్ణాజిల్లాలతో సమానంగా మన జిల్లా అభివృద్ధి అవుతుందని వారు అన్నారు. వంశధార రిజర్వాయర్ పూర్తి చేయకుండా అభివృద్ధి కోసం చెప్పడం అంటే అది బూటకమే అని వారు అన్నారు. సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ద్వారా అభివృద్ధి జరగదని,నదీ జలాలను వినియోగించడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. వంశధార నదిలో సుమారు లక్ష క్యూసెక్లు నీరు ప్రవహిస్తుందని దానిలో మన వాటా 50 శాతం వంశధార ఎడమ కాలు ద్వారా 2400 క్యూసిక్కులు, కుడి కాలు ద్వారా 800 క్యూసెక్కులు నీరు మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని, మిగిలిన నీరు వృధాగా పోతుందననీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 6400 చెరువులుకు వంశధార నీటిని అనుసంధానం చేస్తే జిల్లా సస్యశ్యామలం అవుతుందని వారన్నారు . మరొకవైపున వంశధార బ్యారేజ్ నిర్మించి 50 సంవత్సరాలు కావస్తోంది పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరుకుంది ఏ క్షణంలోనైనా కూలిపోతే జిల్లా 50 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజీ ఆధునికరణకు 1500 కోట్లు అవసరం కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదని వారు విమర్శించారు. పురాతన ప్రాజెక్టులు పునర్నిర్మాణము కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ



"సింపు"నుండి ఎందుకు నిధులు మంజూరు చేయడం లేదని వారు ప్రశ్నించారు. 2007లో ప్రారంభించిన ఆఫ్షోర్ నేటికీ పూర్తి కాకపోవడంతో పలాస వాసులకు మంచినీరు మూడు మండలాల్లో సాగునీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగవళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్టు ఆధునీకరణ, కాలువలు పునరుద్ధరణ కోసం కేటాయించిన నిధులు 12 కోట్లు బకాయి ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయావని వారు విమర్శించారు. ఇచ్చాపురం ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు బహుద నది లో గ్రోయన్ ల నిర్మాణం కోసం 21 కోట్లు ఇస్తున్నట్లుగా ప్రకటించిన హామీ నేటికీ ఆచరణకు నోచుకోలేదని విమర్శించారు. మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ కు మెయింటినెన్స్ కు కూడా డబ్బులు కేటాయించకుండా నీరు చివరకు ఎలా వెళ్తుందని వారు ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా పట్ల పాలకుల నిర్లక్ష్యమే జిల్లా వెనుకబాటుకు కారణమని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు ఎందుకు నిధులు కేటాయించడం లేదు ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు. అచ్చం నాయుడు గారు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పెండిం గ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని జరిగే పోరాటాలకు రైతులు సన్నద్ధం కావాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. ఏప్రిల్25వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టులు పరిశీలన చేయాలని, గ్రామ సభలు జరపాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వె ల మల.రమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు పొందూరు.చంద్రరావు, సీఐటీయూ నాయకులు యం.అల్లు.సత్యం,నారాయణపురం కాలువ పోరాటకమిటి నాయకులు అల్లు.సూర్యనారాయణ, పౌర సంక్షేమ సంఘం నాయకులు యన్.గోవర్ధనరావు, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు సంతోష్, శ్రీను,జనవిజ్ఞాన వేదిక నాయకులు కొత్తకోట.అప్పారావు, ఎస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. పవిత్ర, డి.చందు, బి.హరీష్, రైతు సంఘం నాయకులు బాగతి.వాసుదేవరావు ,రామారావు వివిధ ప్రజాసంఘాల నాయకులు హరి, ఖగేష్ ,శిరీష, రాహూల్,గోవర్ధన్, ప్రసంగించా

# 'కుటుంబ సాధికారిక సారధులు' నియామకం



### సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.

సారవకోట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ : సారవకోట మండలం క్లస్టర్ 7 పరిధిలో కుటుంబ సాధికారిక సారధులు నియామకం స్వయంగా చేపట్టటం జరిగిందని క్లస్టర్ 6 ఇంచార్జి మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ తెలిపారు. నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు సారవకోట మండల క్లస్టర్ 7 పరిధిలో వాండ్రాయి, కొమ్ముసరియాపల్లి, చిన్నగుజ్జువాడ, జమాచక్రం,అనుపురం, రామకృష్ణపురం, పెద్దలంబ, నౌతల, కిదిమి మరియు సారవకోట పంచాయతీల్లో మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ స్వయంగా వెళ్లి స్థానిక టీడీపి నాయకులు సహకారంతో ఓటర్ జాబితాలో ప్రతి 60 మంది ఓటర్లు కు తెలుగుదేశం పార్టీ లో యాక్టీవ్ ఉన్నా అన్ని సామాజిక వర్గాలను భాగస్వామ్యం చేసి ఒక మగ మరియు మహిళా ఓటర్లు ను నియామకం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జెస్ తాడేల భీమారావు,ఇస్సాయ్ నాగరాజు, వెంకటేష్, సర్పంచ్ రొక్కం చిరంజీవి రావు, టీడీపి నాయకులు సాధు అప్పలనాయుడు,పోద్దిన రత్నాలనాయుడు, పోద్దిన శివ, ఇస్సాయ్ హేమంత్, జమానా మహేష్,గోంటి శంకర్, చెంచాల చంద్రమౌళి,రొక్కం రఘు, డోల ఈశ్వరరావు, సంపతీరావు మురళి కృష్ణ,నక్క గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో 28వ వార్షికోత్సవం..

### - ఆటపాటలతో అలరించిన చిన్నారులు.

నరసన్నపేట ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రాథమిక తరగతుల విద్యార్థుల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల 28వ వార్షికోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్న నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయిలో శ్రీ జ్ఞాన జ్యోతి యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని, అన్ని రకాల కృత్యాధార బోధన అందిస్తూ, విద్యార్థుల



ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కు దోహదపడుతుందని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులచే నిర్వహించబడిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను,తల్లిదండ్రులను ఆద్యాంతం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి యాజమాన్య సభ్యులు వెలమల భాస్కర రావు , బోర రామారావు , తర్ర సత్యనారాయణ , పాగోటి లక్ష్మీ, శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు

**అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాస్య విగ్రహం ఆవిష్కరణ**

**ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు**

**కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాస్య విగ్రహన్ని కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయానశాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళంలో అభివృద్ధి జగ్జీవన్ రామ్ జయంతి రోజు నుండి మరింత వేగవంతం అవుతాయన్నారు. దేశానికీ ఉప ప్రధానిగా అయన చేసిన సేవలు, అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు, రక్షణ శాఖకు మంత్రిగా కీలకమైనా నిర్ణయాలు తీసున్నారన్నారు. దేశం కోసం సమాజం కోసం ఏమైనా చేయడానికి తనకి విద్య అవసరం అని గుర్తించిన మహనీయులు అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో అందరూ ముందుకు సాగి పిల్లలకి మంచి విద్యను అందించాలన్నారు. చంద్రబాబు నాయుడు బి.సి లకు గుండెల్లో పెట్టుకొని పరిపాలించే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. స్వేచ్ఛ, స్వతంత్రం తో పరిపాలన అందించాలనే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. డా: బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితులకే నాయకులు కాదు మనందరికీ నాయకులు అన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయింది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సహాయంతో పనులు చేపడుతున్నాం అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళంలో పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ కాస్య ఆవిష్కరించడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. ఏప్రిల్ నెలలో ముగ్గురు ప్రముఖ నాయకులు పుట్టడం మనందరికీ మంచి అదృష్టం అన్నారు. 11వ తేదీన బిసి భవనం ప్రారంభం కానుందన్నారు. ఆదర్శలను అవగాహన చేసుకొని ముందుకు సాగాలని, ఈ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో జరుపుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులే కారణమన్నారు. ప్రతీ ఒక్కరికి స్వాతంత్ర ఫలాలు అందే దిశగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నామన్నారు. దామషా (జనాభా ప్రాతిపదిక న) పదవులు కేటాయించేలా కృషిచేయడం జరిగితుంది అన్నారు. అలాగే అమరావతి లో 11 ఎకరాల్లో డా.బాబు జగ్జీవన్ రామ్ స్మృతి వనం నిర్మిచడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఈరోజు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈరోజు కాస్య విగ్రహన్ని ఆవిష్కరించి కోవడం మంచి పరిణామం అన్నారు. అలాగే ప్రభుత్వం బిసి లకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు, కాస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొవడం చాలా ఆనందంగా ఉందన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బిసి లకు పెద్ద పీట వేస్తుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు కాబినెట్ మంత్రిగా చేశారన్నారు. శ్రీకాకుళం అభివృద్ధి కోసం మంత్రుల సూచనల మేరకు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. సూడా ద్వారా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.అలాగే సూడా ఆధ్వర్యంలో నగరాన్ని సుందరికరణ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు.కార్యక్రమంలో దళిత నాయకులు బోసు మన్మధరావు, ఎన్. చిన్నరావు, రాంగోపాల్, రమణ మాదిగ, ఖంట వేణు, గోర సురేష్, బోనేల అప్పారావు,మాట్లాడుతూ బిసి లకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందేవిధంగా కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం ఎందరో మహానుభావులు అన్నారు. బిసిలకు రాయతీలు అందించేదుకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అటువంటి మహనీయుని ఆదర్శనంగా ముందుకు సాగాలన్నారు. బహుజన మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించారన్నారు.భారత దేశానికీ డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు కొనియాడారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ డివివి ఎస్ ప్రసాద్ రావు , శ్రీకాకుళం తాసిల్దార్ గణపతి, మాజీ మునిసిపల్ చైర్మన్ పైడి శెట్టి జయంతి, అరవల రవేంద్ర, దళిత నాయుకులు తైక్వాండో శ్రీను, కల్లేపల్లి రాంగోపాల్, కంట వేణు , ఎస్వీ రమణ మాదిగ, బోసు మన్మధరావు, బోనాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లలు పుట్టారని ముఖం చాటేసిన ఉపాధ్యాయుడు

**రెండేళ్ళుగా పిల్లలతో సహా భార్యను దూరం పెట్టిన ప్రబుద్ధుడు**

**ఇంటికి వచ్చినా తలుపులు మూసేసిన అత్త మామలు**

**మండుటెండలో ఉన్నప్పటికీ కనికరించని వైనం**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: పాఠశాలలో పదిమందికి విద్య బుద్ధులు, స్త్రీలు గొప్పతనం బోధించాల్సిన ఉపాధ్యాయుడు ఆడపిల్లలు పుట్టారని భార్యను రెండేళ్లుగా ఆమె కన్నారింటికే పరిమితం చేసిన వైనం మండలంలో వెలుగు చూసింది. ఆడ పిల్లలను కనటమే ఆ తల్లి శాపమైంది. రెండు సంవత్సరాలుగా అత్తవారు ఇంటికి దూరమైంది. ఉదయం 10 గంటలనుంచి మండుటెండలో అత్తవారి ఇంటిముందు ఐదు గంటలపాటు పిల్లలతో నిలుచున్నప్పటికి కనికరించని అత్తామామ, భర్త. వివరాల్లోకి వెళితే మండలం సరియాబొడ్డపాడు పంచాయతీ బడ్డిపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మెట్ట గోపాలక్రిష్ణతో టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన చింతాడ వెంకటరమణ, బానుమతిల కుమార్తె అయిన రాణితో 2017మే నెలలో వివాహం జరిగింది. అయితే గత రెండు సంవత్సరాలుగా అత్తవారు అంగీకరించకపోవడంతో కన్నవారు ఇంటికే పరిమితం అయ్యింది. వీరికి వేద్విక, స్వాతిక ఇరువురు అడపిల్లలు కావటం వల్లనే అత్తమామల్కెన విశ్రాంతి ఉపాధ్యాయులు మెట్ట అప్పలనాయుడు, ధల్లేశ్వరిలు కోడలను తన ఇంటికి తీసుకు రావడానికి అంగీకరించటం లేదు. రాణి భర్త గోపాల క్రిష్ణ మెలియాపుట్టి మండలం మురికింటిభద్ర గ్రామంలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. తాను పనిచేస్తున్న గ్రామం నుంచి ఆయన స్నేహితులు సమస్యను ఎన్ని రోజులు ఇలా కూర్చోని మాట్లాడుకోవాలని చెబుతున్నప్పటికి ఆయన వినకపోవడం చోచనీయం. కాగా ఒక సంవత్సరం నుంచి చరవాణిలో మాట్లాడేందుకు భార్య రాణి ప్రయత్నించినప్పటికి భార్య నెంబరను బ్లాక్‌లో పెట్టాడు. కాగా శనివారం పోలవరం నుంచి వచ్చిన పెద్దమనుషులు, గ్రామంలో ఉన్న పెద్దమనుషులు తలుపులు తీయమని పదేపదే విన్నవించినా తలుపులు తీయకపోవడంతో ఆడ పిల్ల తరుపు పెద్దమనుషులు పోలీసులకు పిర్యాదు చేయనున్నామని తెలిపారు.

# నర్సీపట్నం ప్రజలకు ట్యాంక్ బండ్ కల సాకారం.

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్:

శనివారం నాడు స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారి ఎస్ ఈ సుధాకర్, పర్యాటక శాఖ అధికారి కె రమణ లతో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం పెద్ద చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయాలని భావించి, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో పనులు ప్రారంభమయ్యాయి. అయితే, వై ఎస్ ఆర్ సిపి ప్రభుత్వం వచ్చాక ఆ పనులను ఆపీవేయడమే కాకుండా, ట్యాంక్ బండ్ అభివృద్ధి ప్రతిపాదనను రద్దు చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల వ్యవధిలోనే రూ.4.50 కోట్ల రూపాయలు రోడ్లు భవనాలు శాఖ ధ్వార నిధులను మంజూరు చేయించారు సభాపతి అయ్యన్నపాత్రుడు ఈ ట్యాంక్ బండ్ వద్ద విగ్రహాలు, ఆధునిక లైటింగ్, భూసౌందర్యం (ల్యాండ్‌స్కేపింగ్),బ్యూటిఫికేషన్ అలంకరణతో కూడిన పూల తోటలు, ప్రతి విగ్రహం మధ్యలో స్టాల్స్ ఏర్పాటు వంటి అంశాలపై శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో చర్చించారు.త్వరలోనే టెండర్ల ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి విషయంలో, నాణ్యత విషయంలోను, ఎటువంటి రాజీపడబోనని అధికారులకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో వివి రమణ, మున్సిపల్ కమిషనర్ జే సురేంద్ర, రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ ఈ విద్యాసాగర్, ఏ ఈ నారాయణరెడ్డి, ఏఈ ప్రసాద్, పర్యాటక శాఖ అధికారులు డి ఈ స్వామి, టూరిజం మేనేజర్ ఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్



నర్సీపట్నం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మాకవరపాలెం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ మొదటిగా బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేశారు. వివిధ జట్లలో పాల్గొన్న ఆటగాళ్లు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఒక్కొక్క టీం ని ఒక్కొక్కరు ఆర్థిక సహకారంతో స్పాన్సర్ చేస్తున్నారు. అల్లంపల్లి వెంకటరమణ, మార్తి సాంబ,గుడిబండి శ్రీనివాసు స్పాన్సర్స్ గా ఉన్నారు. మొత్తము ఆరు జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు అంబేద్కర్ జయంతి రోజున సర్పంచ్ అల్లంపల్లి శిరీష చేతుల మీదుగా 5000 బహుమతి అందిస్తారు. ఈ సందర్భంగా అల్లంపపల్లి వెంకటరమణ మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాలను, స్నేహభావాన్ని మెరుగుపరచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో గంజి ముత్యాలు, రావాడ శివ,కాపారపు రమేష్, మచ్చ శివాజీ ఈరెల్లి కరుణ్ కుమార్, నేతల రాజా, నేతల వాసు, బొండాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 07 నుండి అవంతి కళాశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్

తగరపువలస, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ : అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ను తేది: 07.04.2025. సోమవారం నుండి ఇవ్వబడును. అవంతి కళాశాలలో పాలిసెట్ కోచింగ్ కు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు అలాగే ఉచితంగా మెటీరియల్ కూడా అందచేయబడును. ఈ సువర్ణావకాశాన్ని గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు కోరారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. జగదీశ్-90520 45905, శేషు-98660 53399

## ఈ నెల 07 నుండి అవంతి కళాశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్



తగరపువలస, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ : అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ను తేది: 07.04.2025. సోమవారం నుండి ఇవ్వబడును. అవంతి కళాశాలలో పాలిసెట్ కోచింగ్ కు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు అలాగే ఉచితంగా మెటీరియల్ కూడా అందచేయబడును. ఈ సువర్ణావకాశాన్ని గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు కోరారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. జగదీశ్-90520 45905, శేషు-98660 53399

## చందన ఉత్సవానికి ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

### పద్మావతి దంపతులకు ఆహ్వానం



నర్సీపట్నం, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :

సింహాచలం దేవస్థానం ఈవో సుబ్బారావు శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏప్రిల్ 8న జరిగే శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 30న జరిగే చందన ఉత్సవానికి ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి దంపతులకు ఈవో సుబ్బారావు అందజేశారు. దేవస్థానం వేద పండితులచే ఆశీర్వచనాలు చెప్పించి, దేవస్థానానికి ప్రత్యేకంగా ముద్రించిన పంచాంగం, స్వామి వారి తీర్థప్రసాదాలను కూడా స్పీకర్ దంపతులకు అందజేశారు. స్వామివారి సేవలో పాల్గొనాల్సిన విధంగా ఈ మహోత్సవాల్లో భాగస్వామ్యంగా ఉండాలని ఈవో పేర్కొన్నారు.

## ప్రజల పాలిట పెనుభారంగా మారిన అధిక విద్యుత్ చార్జీలకు కారణమైన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

### ఆస్తి పన్నులను తగ్గించాలి

నర్సీపట్నం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: ...సాధారణ ప్రజల పాలిట గుది బండలాగా మారిన విద్యుత్ చార్జీల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు, ఆస్తి పన్నుల(ఇంటి పన్నుల) పెంపు వెంటనే తగ్గించాలని టాక్స్ ప్లేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.త్రిమూర్తులురెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఇంటి పన్నులు, కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపడం వెనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని రౌండ్ టేబుల్ సమావేశాల్లో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్షం మిన్న కుండిపోవడం విచారించ వలసిన విషయం అన్నారు. స్మార్ట్ మీటర్లు ఎట్టి పరిస్థితుల్లో ఇళ్లకు బిగించడానికి ఆమోదించమని వాటిని తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారంలోవున్న ప్రభుత్వం నేడు స్మార్ట్ మీటర్లు బిగించడంలో ఎంతో బిజీ అయిపోవడం చూస్తుంటే ప్రభుత్వాలు మారినా పాలసీలు మారలేదని అర్థం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి పన్నులను ఆస్తి పన్నులుగా మారుస్తూ ప్రతి ఏటా 15% నుండి 20% వరకు పెంచడం అనేది సాధారణ ప్రజల నడ్డి విరచడమే అని, ఇలాంటి పరిస్థితులు ఒకవైపు ఉండగా మూలిగే నక్కపై



తాటి పండు ఫడినట్లు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచినప్పుడల్లా ఇంటి పన్నులను పెంచడం అనేది ఎంతో ఆందోళనకరమని తెలిపారు. ఇంటి యజమాని పై పెరిగిన ఇటుపన్ను ప్రభావం అద్దెదారులపై కూడా ఆటోమేటిక్ గా పడుతుందని కావున ప్రజలందరూ ఈ సమస్యను అనివార్యంగా ఎదుర్కోవాల్సిందేనని కావున ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి సదస్సులు సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్టి ఎంప్లాయిస్ అధ్యక్షులు ధనార్జన్,యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు గాయత్రి, టాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ శివ నారాయణ రాజు, కార్యవర్గ సభ్యులు జోగినాయుడు, స్వేరో నెట్వర్క్ రాష్ట్ర నాయకుడు చిట్టియ్య పాల్గొన్నారు.

## రోడ్లు,సౌకర్యం కల్పించే వరకు దశలవారీగా ఆందోళన సిపిఎం



వి మాడుగుల, మేజర్ న్యూస్ శంకరం పంచాయతీ లోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన,తాడి వలస.గోప్పూరు.రాయిపాలెం. రాజంపేట.వెలగలపాడు. కోత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస. తాడివలస. గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించే వరకు గిరిజనులతో కలిసి దశలవారీగా ఆందోళన చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి జిల్లా కమిటీ సభ్యులు బి టి దోర పేర్కొన్నారు, శనివారం, స్థానిక విలేకరులతో మాట్లాడారు ఎన్నికల ముందు ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,20 కోట్ల ముప్పై లక్షల రూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తు న్నట్లు,నమ్మబలికి ఎన్నికల అయ్యితోమ్మి నెలలు అవుతున్న కనీసం పట్టించు కోలెదన్నారు, వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిణీ స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టి వాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం నెరవేర లెదన్నారు కూటమి ప్రభుత్వ ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గతసంవత్సరం,కోత్తవలస గెడ్డ దాటలెక 108 గెడ్డ దాటలేక అక్కడి అక్కడె చని పోయారని తెలిపారు తాడివలస గెడ్డ దాటలేక గర్భిణీ స్త్రీ గెడ్డ లోనె ప్రశవించిందని తెలిపారు, వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు 78 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు తలరాతలు మారడం లెదన్నారు, అడవి జంతువులకు,ఉన్న విలువైన గిరిజనుల కు,లేదన్నారు, వెంటనే ఈగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని,లేకపోతే గిరిజనులతో కలిసి దశలవారీగా అందోళన చేస్తామని,వారు స్పష్టంచేశారు,ఈకార్యక్రమంలో కె భవానీ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు జనసేన నాయకులు శుభాకాంక్షలు



అనందపురం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్

భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవలే నియమితులైన పద్మనాభం జనసేన పార్టీ అధ్యక్షులు కురిమిన రామస్వామి నాయుడు ను భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల, శీను బాబు, ఆనందపురం మండలం బూత్ కన్వీనర్ ప్రశాంత్ కుమార్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వలసలో బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు

ఆనందపురం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్

స్వాతంత్ర సమరయోధులు దళిత ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు118 వ జయంతి వేడుకలు వేములవలస దళిత నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం దేశానికి ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర దళిత సంఘం నాయకులుబాగం. గోపాలరావు ఉత్తరాంధ్ర దళిత సంఘం కార్యదర్శిఉప్పాడ .సీతారాం, బిజెపి మాజీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు,ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగజ్జీవన్ రావ్ భావితరాలకు స్ఫూర్తి.

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

బాబు జగజ్జీవన్ రావ్ భావితరాలకు స్ఫూర్తినిచ్చే వ్యక్తిగా నిలుస్తారని ఎమ్మార్పీఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ లోపింటి నారాయణరావు అన్నారు. బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామం వద్ద జరిగిన కార్యక్రమంలో జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రావ్ సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలో పేద దళిత కుటుంబంలో 1908 సంవత్సరం ఏప్రిల్ 5 న జన్మించారని చెప్పారు. చిన్ననాటి నుండి ఎన్నో వివక్షలకు ఎదుర్కొని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడు అయ్యారని గుర్తు చేశారు. చదువుకునే రోజుల్లో వివక్షకుడు కావడంతో పోరాడాలని తపన ఆయనలో పుట్టుకొచ్చిందన్నారు. స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారున్నారు. ఆయన పోరాటపటమును కాంగ్రెస్ పార్టీ గుర్తించిందని 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా కొనసాగి గుర్తింపు పొందారున్నారు. భారత రాజ్యాంగ రచన సభ్యుడిగా పనిచేశారని, రక్షణ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా భారత దేశంలో గుర్తింపు పొందినన్నారు.పాస్టర్ రాడ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రావ్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు ఆయనను ముద్దుగా బాపూజీ అని పిలిచేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంతో వివక్షతకు గురైనప్పటికీ తలవంచక ఉన్నత చదువులు చదివి తన పోరాటంతో ఉన్నత స్థాయికి ఎదిగి పేద ప్రజలకు సేవలందిరన్నారు. రాజ్యాంగంలో పేద బడుగు బలహీన అభివృద్ధి కోసం ఎన్నో సూచనలు చేశారన్నారు. కేంద్ర మంత్రులుగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తేజేశ్వరరావు, రామారావు, నవిరి చిన్నారావు, గురుమూర్తి, గణేష్ తదితరులు పాల్గొన్నారు



# వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



గాజువాక, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్

జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ బిసెట్టి గణేష్, ధనలక్ష్మి వారి ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపూని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకమని అన్నారు.ఆలయ అర్చకులు తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. రేపు శ్రీరామనవమి సందర్భంగా రాముల వారి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు ప్రతివారు లాభాల దుర్గాప్రసాద్ భవాని వారి బృందం భక్తి గీతాలాపన జరిగినది.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, ఓల్లేటి నూకరాజు,కె. జానకి, శరగడం సావిత్రమ్మ, నాగమణి,హిమజ, బొబ్బిలి స్వాతి, మీనా, పండూరి సత్యవతి, పైడమ్మ, రమ, గౌరీ, కళా, బుజ్జిఅరుణ,ఈశ్వరమ్మ, మంగమ్మ, పద్మ,లక్ష్మి, గవర లక్ష్మి, కుమారి,భవాని, చిట్టెమ్మ, సంతు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు భద్రత లేని కేంద్ర ప్రభుత్వ చట్టాలను వ్యతిరేకించాలి

**యూటీఎఫ్ రాష్ట్ర ప్రతినిధి విజయగౌరి**

బొబ్బిలి ఏప్రిల్ 05: మేజర్ న్యూస్:

స్థానిక ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో యూ టీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పెన్షనర్ల కు,ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు భద్రత లేని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పెన్షన్ రూల్స్ సవరణ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని విజయ గౌరి అన్నారు.ఆనాడే పిఎఫ్ ఆర్ డిఏ బిల్లు ను ఎందుకు వ్యతిరేకించినా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మారలేదు అని అన్నారు. ఈనాడు సామాజిక భద్రత లేని చట్టాన్ని ఆమోదించారని దేశంలో సిపిఎఫ్,ఓపిఎఫ్, యుపిఎస్ ను అనే తేడాలేంటి సిస్ సి పెన్షన్ రూల్స్ తీసుకు వచ్చారని కేంద్రం, రాష్ట్ర ఉద్యోగులకు తీరని నష్టం అని అన్నారు.1.1.26 కు ముందు రిటైర్ అయిన ఏ ఉద్యోగికి పిర్ సి లు,డిఏ లు వర్తింప కుండా చేసే ఈ చట్టాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.1972 నుండి అమలు జరుగుతున్న సామాజిక భద్రత కు సంబంధించిన పెన్షన్ రూల్స్ మాయమవుతాయన్నారుముఖ్యంగా ఈ పరిస్థితి రావడానికి కారణం కార్పోరేట్ లకు,బడా పెట్టుబడిదారులకు 1.5 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ఉద్యోగుల పెన్షన్ కు ఉరితాడు వేస్తున్నారు అని అన్నారు.ఇటువంటి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేస్తాయని ఇందులో అనుమానం లేదని అన్నారు.ఎందుకంటే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకమే దానికి ఉదాహరణ అని అన్నారు.ఇప్పుడు అందరికీ ఏం గ్యారెంటీ లేని పెన్షన్ మిగలనుందని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు కేంద్రప్రభుత్వ నూతన పెన్షన్ చట్టాన్ని తిప్పి కొట్టడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్సు అసోసియేషన్ నాయకులు రెడ్డి కృష్ణమూర్తి,పిడి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల వెంకట్ నాయుడు, సీనియర్ నాయకులు జి.వెంకటనాయుడు ,కేశవరావు , రామకృష్ణ,మధు.బొబ్బిలి నియోజకవర్గం మండలాలు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజ్జీవనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.






# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఆనందపురం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం ఆనందపురం గ్రామానికి చెందిన రజక కుటుంబానికి చెందిన కెల్లా. అచ్చిబాబు (32) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ఆనందపురం పోలీసులు తెలిపారు మృతుని తల్లి సూరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని భీమిలి పోస్టుమార్టం నిమిత్తం పంపించి మృతికి గల కారణాలు సీఐ వాసు నాయుడు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఎం గాంధీ దర్యాప్తు చేస్తున్నారు

## అంగన్వాడీ కార్యకర్త, ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం.



అనకాపల్లి, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్: ప్రాజెక్టు పరిధిలోని ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అనకాపల్లి ప్రాజెక్టు అధికారిణి పీ.ప్రభావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త, 8 మంది ఆయాల పోస్టుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. అనకాపల్లి రూరల్ పరిధిలోని మెట్ట పాలెం, ఏ డబ్ల్యూ డబ్ల్యూ - ఎస్సీ, కేటీవీ పాలెం, ఏ డబ్ల్యూ హెచ్ - ఓసీ, కోడూరు, ఏ డబ్ల్యూ హెచ్ - ఎస్సీ, బవులవాడ-1, ఏ డబ్ల్యూ హెచ్ - ఎస్సీ, సీతానగరం-1, ఏ డబ్ల్యూ హెచ్ - బీసీ డీ, కసింకోట మండలం రౌతువీధి, ఏ డబ్ల్యూ హెచ్ - బీసీ డీ, జీవీఎంసీ 80వ వార్డు మాదిగ దిబ్బవీధి, ఏ డబ్ల్యూ హెచ్ - ఈడబ్ల్యూఎస్, 82వ వార్డు పూడిమడక రోడ్డు-2, ఏ డబ్ల్యూ హెచ్ - ఎస్టీ, 82వ వార్డు బర్మా కాలనీ, ఏ డబ్ల్యూ హెచ్ - ఓసీ ఖాళీలు ఉన్నాయన్నారు. ఆయా పోస్టులకు అర్హతలు స్థానిక వివాహిత స్త్రీ ధ్రువీకరణ పత్రం, పదవ తరగతి ఉత్తర్ణులై ఉండాలి, ఆధార్, రేషన్ కార్డు కలిగి ఉండాలి, 1 జూలై 2024 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 పూర్తి కానీ వయస్సు, కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 7 నుంచి 17 వరకూ తమ దరఖాస్తులను అనకాపల్లి ప్రాజెక్టు అధికారిణి కార్యాలయంలో అందజేయాలని, మరిన్ని వివరాలకు ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## గొలుగొండ మండలం కేంద్రంలో చలివేంద్ర ఏర్పాటు




గొలుగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రమణ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న ప్రజలు దాహాన్ని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమినాయకులు బోయిన చిరంజీవి బొంగా రామకృష్ణ తదురులు పాల్గొన్నారు

## ఇ ఓ పి ఆర్ డి ఆధ్వర్యంలో దుర్గా నగర్ లో పారిశుధ్య పనులు



రావికమతం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ : రెండు పంచాయతీ ల మధ్య సమా న్వయం లోపం తో దుర్గా నగర్ డ్రైనేజి లో పేరుకు పోయిన చెత్త ను పంచాయతీ విస్తరణ అధికారి హెచ్. భానోజీ రావు శనివారం దగ్గరవుండి శు భ్రం చేయంచారు. మరుపాక పంచాయతీకి చివర రావికమతం పంచాయతీ నీ అనుకోని ఉన్న దుర్గా నగర్ లో పారిశుధ్య పనులు మీరంటే కాదు మీరే చేయాలనీ రావికమతం , మరుపాక పంచాయతీ సిబ్బంది ఒకరి పై మరొకరు నెట్టుకొంటూ రెండు పంచాయతీ ల సిబ్బంది పనులు చేపట్టలేదు. దింతో కాలనీ వాసులు డ్రైనేజీ లను శు భ్రం చేసుకుంటున్నారు. ఇ సమస్య ను గుర్తించిన విస్తరణ అధికారి రెండు పంచాయతీ లకు చెందిన సిబ్బంది నీ సమన్వయ పరిచి పారిశు ధ్య పనులు నిర్వహించారు..

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



సీతానగరం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్......

మండలం లచ్చయ్యపేట గ్రామం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆవిష్కరణ చేశారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అమలు చేసిన చట్టాలు నేటికీ స్థిరంగా నిలిచాయన్నారు. బంగ్లాదేశ్ తో జరిగిన యుద్ధంలో ఆయన రక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పటికీ, సైనికులతో కలిసి గడిపి వారిలో స్ఫూర్తి నింపి విజయం సాధించేందుకు తనవంతు కృషి చేశారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో సంస్కరణ తీసుకువచ్చి దేశ అభివృద్ధికి కృషి చేశారన్నారు. 75 సంవత్సరాల భారత చరిత్రలో 55 సంవత్సరాలు పాటు ఈయన పార్లమెంటేరియన్ గా కొనసాగడం విశేషమన్నారు. ఈయన చరిత్ర ప్రతీ భారతీయుడు చదవాలని, ఈయన పేరిట ప్రత్యేక పుస్తకాన్ని ప్రభుత్వం ముద్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తాను తీసుకువెళ్తామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరిట ఎన్నో పుస్తకాలను, వీడియాలను, సినిమాలను తీసిన ప్రభుత్వాలు బాబు జగజ్జీవన్ రావు గురించి ఈ తరహా పుస్తకాలు, వీడియోలు, సినిమాలు తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రేగ గ్రామంలో పిడుగు పడి మహిళకు గాయాలు



లక్కవరపుకోట ఏప్రిల్ )మండలములో శనివారం కురిసిన వర్షానికి పిడుగులు పడటం తో రేగ గ్రామం వర్షానికి తడవకుండా చెట్టుక్రింద నిలుచున్నా ఇదే గ్రామానికి చెందిన జూరెడీ వరలక్ష్మి చెట్టు పై పిడుగు పడి పిడుగు ప్రభావానికి గాయాల పాలయ్యింది ఈమె పరిస్థితి విషమంగా ఉండడం తో ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు పిడుగులు పడే సమయం లో చెట్టు క్రింద నించోవద్దని నిపుణులు చెబుతున్న పట్టించుకోకుండా ఉంటే ఇలాంటి ప్రమాదాలే జరుగుతాయి

## బాబు జగజ్జీవన్ కి ఘన నివాళి



చీపురుపల్లి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు బాబు జగజ్జీవన్ రావు అని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి అన్నారు. బాబు జగజ్జీవన్ 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాలు వరహాల నాయుడు, దాలయ్య, వార్డు సభ్యులు ఇప్పిలి కృష్ణ, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఆటో బోల్తా పదిమందికి గాయాలు:

### క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి ఏప్రిల్ 05: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలం కమ్మ వలస వద్ద ఆటో బోల్తా పడిన సంఘటన లో పదిమంది గాయాలు అయ్యాయి. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమం గా ఉంది. ఆటోలో గాయపడ్డ వారిని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రూప్ 2 ఫలితాల లో మండలానికి చెందిన ఇరువురు యువకులు కు మెరుగైన మార్కులు



రావికమతం ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ :

మండలంలో రెండు గ్రామాలకు చెందిన ఇరువురు యువకులు గ్రూప్ 2 ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించారు. మర్రివలస గ్రామానికి చెందిన ఎలిశెట్టి రవి, గుమ్మాలపాడు గ్రామానికి చెందిన సిద్దా రవి ప్రసాద్ ఇద్దరూ శుక్రవారం విడుదలైన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో 300 మార్కులకు గాను 230 మార్కులు సాధించారు. వీటితో ఆఫీసర్ ఉద్యోగాలు ఖాయమని ధీమా వ్యక్తతం చేసేరు . ఈ యువకులు ప్రభుత్వ పాఠశాల లో చదివి స్వయంకృషితో మెరుగైనఉద్యోగమే లక్ష్యం గా చదివి అనుకున్న ది సాధించారు వీరిని తల్లి తండ్రులు తో పాటు పలువురు అభినందించారు. మర్రి వలస గ్రామానికి చెందిన రవి తండ్రి వరహాలు కొన్నాళ్ల క్రితం మృతి చెందాడు. తల్లి పాప కూలి నాలి చేస్తూ రవిని కష్టపడి చదివించింది. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉత్తమ ఫలితాలతో పాసైన రవి ఆపై గ్రూప్ 4,, రైల్వే, ఎస్సై పోస్టులకు అర్హత పరీక్షలు రాసి వీఫలం అయ్యారు. అయినా నిరుత్సాహ పడకుండా మరింతగా శ్రద్ధ చూపి గ్రూప్ 2 కి ప్రిపేర్ అయ్యాడు. కాకినాడలోని సూరంపాడు ఆదిత్య లో టెస్ట్ సిరీస్ రాసి ఆపై ఈ ఏడాది ఫిబ్రవరి 23న జరిగిన గ్రూప్ 2 పరీక్ష రాశాడు. అలాగే గుమ్మలపాడు గ్రామానికి చెందిన సిద్ధ సత్యరావు కుమారుడు రవి ప్రసాద్ కూడా గ్రూప్-2 పరీక్షలు 300 గాను 230 మార్కులు సాధించారు రవి ప్రసాద్ 10వ తరగతి వరకు చినపాచిల హైస్కూల్లో చదివి ఆపై ట్రిబుల్ ఐటీ లో సీటు పొందాడు. చదువు పూర్తి అయ్యాక విప్రో కంపెనీలో ఉద్యోగం లభించింది. ఉద్యోగం చేస్తూ గ్రూప్ 2 పరీక్ష కు హాజరయ్యాడు. శుక్రవారం రాత్రి వెలువడిన ఫలితాలలో. ఈ యువకులిద్దరూ మంచి ప్రతిభను చాటుకున్నారు. కష్టానికి తగిన ఫలితం లభించిందని వీరు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రెవిన్యూ శాఖలో ఉద్యోగం పొంది రైతులకు సేవ చేయాలనీ ఆశా భావం వ్యక్తం చేసేరు

## జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళితుల సంక్షేమానికి అంకితం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 05: బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళితుల సంక్షేమానికి అంకితం చేసారని అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకుని అందరం సమాజ సేవకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లో బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పుష్ప మాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాబూ జగజ్జీవన్ రామ్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేసినప్పటికీ ఆయన రైతుగా స్థిరపడ్డారని, చిన్నతనంలోనే ధర్మ ప్రవర్తనలో ఉన్న బాబూజీ గురువులపై భక్తి చూపేవారని తెలిపారు. 1921లో మెట్రిక్ పూర్తి చేసిన జగజ్జీవన్ రామ్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యను కొనసాగించారు. గాంధీగారి నాయకత్వంలో 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారని, బీహార్ శాసనమండలికి నామినేట్ అయ్యి తదుపరి బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని తెలిపారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారని, నెహ్రూ ప్రభుత్వంలో, ఇందిరాగాంధీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారని తెలిపారు. 1971లో ఇండో- పాకిస్తాన్ యుద్ధంలో కీలక పాత్ర పోషించారని, తరువాత ఉప ప్రధాని పదవి చేపట్టారన్నారు. ఆయన దళితుల కోసం పని చేస్తూ, సమాజంలో సమానత్వం కోసం పోరాడారని, దళిత నాయకులతో కలిసి సమాజ సంస్కరణల కోసం పాటు పడ్డారని వివరించారు. వ్యవసాయ మంత్రిగా దేశంలో ఆహార ఉత్పత్తి పెరిగడానికి కృషి చేసారని, రవాణా మరియు రైల్వే వ్యవస్థలను ఆధునీకరించారని, రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్ కు విజయం సాదించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె. పద్మలత, సాంఘిక సంక్షేమ అధికారి జనార్ధన రావు, డిఆర్డిఎ, డ్వామ పిడీలు వి. మురళి, విద్యాసాగర్, ఉద్యాన సాఖాధికారి పి. రమేష్ కుమార్ రావు, ఎపిసి స్వామి నాయుడు, డిపి ఆర్ ఓ గోవింద రాజులు, డివిజినల్ పిఆర్ ఓ పండు రాములు, డీఎంహెచ్ డా. జమాల్ బాష, క్రీడాశాఖాధికారి జగన్మోహన్ రావు, ఇ ఇ బాలసుందర బాబు తదితరులు పాల్గొన్నారు

## నాటు సారా తయారుచేసినా, అమ్మినా నేరమే.

### కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్). గ్రామాలలో నాటు సారా కాచిన అమ్మిన నేరమే అనీ, అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని శిక్షిస్తామని కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట పంచాయతీ, జేకెపాడు గ్రామంలో నిర్వహించిన నవోదయం 2.0 అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో నాటు సారా తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఈ మేరకు అటువంటి కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని అన్నారు. నాటు సారా కాచిన అమ్మిన అటువంటి వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు తమ శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ జెకెపాడు గ్రామాన్ని దత్తత తీసుకున్నారని అన్నారు. సారాయి తాగడంతో శరీరాలు గుల్లవుతున్నాయని, ఈ మేరకు కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని అన్నారు. గిరిజన గ్రామాల్లో తమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ మేరకు ప్రజలు అవగాహన ఏర్పాటు చేసుకొని ఎవరైనా సారా అమ్మిన, తయారుచేసిన అటువంటి వారిని హెచ్చరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా అధ్యక్షులు హారిక దేవుళ్ళ, సబ్ ఇన్స్పెక్టర్ జే.రాజశేఖర్,పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జెకెపాడు గ్రామ పెద్దలు బిడ్డిక అగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మలక్ష్మీపురంలో రంజిత్ ఓఫీర్ జన్మదిన వేడుక.



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్).

ఇండియా ప్రజా బందు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ స్వామి దాస్ అద్దంకి రంజిత్ ఓఫీర్ జన్మదినం సందర్భంగా శనివారం గుమ్మ లక్ష్మీ పురం వద్ద అరకు పార్లమెంట్ (2024) 'ఇండియా ప్రజా బందు పార్టీ ' అభ్యర్థి పూయక నిరీక్షణ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేసి, భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గల రోగులకు పండ్లు అందజేశారు. అందరూ సామాజికంగా, మానసికంగా, ఆరోగ్యం గా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మల్లేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.